ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

గురువారం 20, ఆగస్టు 2026 | 16 పేజీలు



మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణానికి భారీగా నిధులు

# ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డుకు.. రూ.17.72 కోట్ల నిధులు!

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఖమ్మం నగరం నడిబొడ్డులోని ఖానాపురం హవేలీ పరిధిలో నిర్మాణంలో ఉన్న పండ్ల మార్కెట్ యార్డుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. గతంలో దీని నిర్మాణ పనులు సగంలోనే నిలిచిపోవడంతో పండ్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టూ రోడ్లపైనే పండ్లను విక్రయించాల్సి న పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత !! జౌళి శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంత్రి తుమ్మల కృషితో ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణం, అభివృద్ధి పనులకు రూ.17.72 కోట్ల భారీ నిధులు మంజూం´య్యాయి. ఖానాపురంలో పండ్ల వ్యాపారులకు ప్రత్యేకంగా మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గతంలో నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ, పనులు పూర్తికాకపో వడంతో మార్కెట్ యార్డు వినియోగంలోకి రాలేదు. దీంతో పండ్ల వ్యాపారులు రోడ్ల పక్కనే వ్యాపారాలు నిర్వహించాల్సి వస్తోంది. వాహనాల రాకపోకలు, వర్షాలు, ఎండలు, పారిశుద్ధ్య సమస్యలు తదితర కార ణాలతో వ్యా పారులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. పండ్ల వ్యాపారులకు

సీఎస్‌లో...



# కబ్జా భూములు స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలి

ఆక్రమణలపై క్షేత్రస్థాయి విచారణకు మంత్రి పొంగులేటి ఆదేశం

అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలం ఇస్తాం

పల్లెగూడెం సమగ్ర అభివృద్ధికి రూ.61.76 కోట్లు కేటాయించినట్లు వెల్లడి

**ప్రభాతవార్త: ఖమ్మం రూరల్ :** వల్లెగూడెంలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను అక్రమంగా ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని, గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలను గుర్తించి వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం రూరల్ మం డలం పల్లెగూడెంలో రూ. 20లక్షల అంచనా వ్య యంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచా యతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన

16వ పేజీలో...

# సత్తుపల్లిలో నిలిచిపోయిన 50 వేల టన్నుల బొగ్గు

2 లక్షల60 వేల క్యూబిక్ మీటర్ల ఓబికి అంతరాయం

**సత్తుపల్లి, ఆగస్టు 19, ప్రభాతవార్త**

వర్షం ప్రభావం మూలంగా సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని జేవిఆర్ ఓపెన్ కాస్ట్, కిష్టారం ఓపెన్ కాస్ట్ గనులలో వర్షపు నీరు చేరటం మూలంగా 50వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోగా, రెండు లక్షల అరవై వేల క్యూబిక్ మీటర్ల (ఓబి) కి తీవ్ర అంతరాయం ఏర్పడింది. మంగళవారం రాత్రి నుంచి వస్తున్నవర్షం ప్రభావము మూలంగా పై రెండు ఓపెన్ కాస్ట్ గనులలో నీరు చేరటం మూలంగా బొగ్గు ఉత్పత్తికి, ఓవర్ బర్డెన్ ( ఓబీకి) తీవ్ర అంతరాయం ఏర్పడింది. జేవియర్ ఓపెన్

2వ పేజీలో...






2వ పేజీలో...

## అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు పూర్తి ప్రయోజనం అందించాలి

దిశా కమిటీ చైర్మన్, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి

జాతీయ రహదారుల పనులు వేగవంతం చేసి భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి

గురుకులాలు, పాఠశాలల్లో ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి

సన్నబియ్యం పంపిణీలో అక్రమాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలి

అమృత్ 2.0 పనులను వేగవంతం చేసి విలీన ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

**కొత్తగూడెం, ఆగష్టు 19 ప్రభాతవార్త:** ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు.

16వ పేజీలో...



# అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు పూర్తి ప్రయోజనం అందించాలి

**దిశా కమిటీ చైర్మన్, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి**

**జాతీయ రహదారుల పనులు వేగవంతం చేసి భూసేకరణ సమస్యలను పరిష్కరించాలి**

**గురుకులాలు, పాఠశాలల్లో ముందస్తు సమాచారం లేకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి**

**సన్నబియ్యం పంపిణీలో అక్రమాలకు తావులేకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలి**

**అమృత్ 2.0 పనులను వేగవంతం చేసి విలీన ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి**

**ఖమ్మం రైల్వే స్టేషన్ పనులను డిసెంబర్‌లోగా పూర్తి చేసి ప్రారంభానికి చర్యలు తీసుకోవాలి**

**డీఎంఎఫ్‌టీ నిధుల వినియోగంపై నివేదిక సమర్పించి కమిటీ సమావేశాన్ని క్రమం తప్పకుండా నిర్వహించాలి**

**దిశా కమిటీ సమావేశంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, పనుల పురోగతిపై సమీక్ష**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

ఖమ్మం జిల్లా అభివృద్ధికి చేపడుతున్న అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి కార్యక్రమం ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని దిశా కమిటీ చైర్మన్, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఖమ్మం ఎంపీ, దిశా కమిటీ చైర్మన్ రామ సహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన దిశా కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి నిర్వహించారు. గత దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై అధికారులు సమర్పించిన యాక్షన్ టేకన్ రిపోర్టును సమావేశంలో పరిశీలించారు. జాతీయ రహదారులు, నీటిపారుదల, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, గ్రామ పంచాయతీ, గిరిజన సంక్షేమం, మార్కెటింగ్, వ్యవసాయం, డీఆర్‌డీఏ, మహిళా శిశు సంక్షేమం, పౌరసరఫరాలు, విద్య, వైద్యం, మున్సిపాలిటీలు, మత్స్యశాఖ, తదితర శాఖల ద్వారా అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పనులను కేవలం మంజూరు చేయడంతో సరిపెట్టకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పనుల అమలులో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే పరిష్కరిం చాలని, నిధులు లేదా అనుమతులకు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వ స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకునేలా ఫాలో అప్ చేస్తామని తెలిపారు. జాతీయ రహదారుల పనులు నిర్ణీత గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అవసరమైన భూసేకరణను త్వరగా పూర్తి చేసి, క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖలో పూర్తయిన అన్ని పనులను సంబంధిత స్థానిక ఎమ్మెల్యేలకు అప్పగించాలని, ఉపాధి హామీ పనుల క్రింద మంజూరైన వీఓ భవనాల వివరాలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఎంపీ ల్యాడ్స్ ద్వారా త్రాగునీటి కోసం మంజూరైన పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీ సూచించారు. పనుల్లో అవసరమైన సవరణలు, మార్పులు ఉంటే సంబంధిత ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. డీఎంఎఫ్‌టీ నిధులను వినియోగించిన వివరాలను సమర్పించాలని, డీఎంఎఫ్‌టీ కమిటీ సమావేశాన్ని త్వరగా నిర్వహించి, ఇకపై సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న మౌలిక వసతుల లోటుపాట్లపై సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందించాలని ఎంపీ ఆదేశించారు. ప్రతి కేంద్రంలో మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్, ఇతర ప్రాథమిక వసతులు పూర్తిస్థాయిలో ఉండేలా చూడాలని, క్షేత్రస్థాయిలో గుర్తించిన ప్రతి లోటును త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. గ్యాస్ కనెక్షన్లకు అర్హత ఉన్న కుటుంబాలను గుర్తించేందుకు సర్వే నిర్వహించి నివేదిక సిద్ధం చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని గురుకులాలు, పాఠశాలల్లో ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి ఆదేశించారు. తనిఖీల సమయంలో పాఠశాలలు, గురుకులాల పరిశుభ్రత, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతను తప్పని సరిగా పరిశీలించాలని అన్నారు. తరగతి గదుల్లో బోధన ఎలా జరుగుతుందో కూడా గమనించి, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నదా లేదా అనేది క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. తనిఖీలకు ముందుగా పాఠశాలలకు ఎలాంటి సమాచారం ఇవ్వకూడదని, వాస్తవ పరిస్థితులను తెలుసుకునేలా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వం పిల్లల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నందున ఆ నిధుల ప్రయోజనం క్షేత్రస్థాయిలో విద్యార్థులకు అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్న సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు నిశితంగా పర్యవేక్షించాలని ఎంపీ అన్నారు. బ్లాక్ మార్కెటింగ్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ఎక్కడెక్కడ బ్లాక్ మార్కెటింగ్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయో గుర్తించి, సంబంధిత ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టి అక్రమాలకు పాల్పడే వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో అమృత్ 2.0 నిధులతో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎంపీ అన్నారు. పనులకు అవసరమైన భూ కేటాయిం పులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచిం చారు. అన్ని మున్సిపాలిటీల్లో డ్రైనేజీ, త్రాగునీటి పనులను వేగవంతం చేయాలని, ముఖ్యంగా విలీన ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఖమ్మం రైల్వే స్టేషన్‌లో పార్కింగ్ సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు రైల్వే భూముల మార్పిడి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఎంపీ సూచించారు. ఖమ్మం రైల్వే స్టేషన్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి డిసెంబర్ 2026లోగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ల్యాండ్ డెవలప్‌మెంట్ మాస్టర్ ప్లాన్‌కు త్వరగా ఆమోదం పొందేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వరంగల్- ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లాలో కొత్త విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి ప్రభుత్వం కొత్త విధానం తీసుకువచ్చిందని కలెక్టర్ తెలిపారు. ఒక కిలోమీటర్ లోపు దూరంలో విద్యుత్ కనెక్షన్ ఇవ్వాల్సి ఉంటే చార్జీలు ఉచితంగా ఉంటాయని, మీటర్ కోసం డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో కొత్త విద్యుత్ కనెక్షన్లకు సంబంధించిన దరఖాస్తులను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏఐబీపీ-ఎస్ఆర్ఎస్‌పీ స్టేజ్-2 క్రింద ఈ ఏడాది 8.6 కిలోమీటర్ల పనుల్లో 41 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఈపీసీ విధానంలో పూర్తి చేస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ఫేజ్-1లో రెండు వంతెనలు, 16 రహదారుల పనులు పూర్తయ్యాయని, ఒక వంతెన పని పురోగతిలో ఉందన్నారు. ఫేజ్-2లో నాలుగు వంతెనలు మంజూరు కాగా ఒకటి పూర్తయిందని, రెండు టెండర్ దశలో, ఒకటి పురోగతిలో ఉందని వివరించారు. నేల సారాన్ని పెంచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని, లక్ష్యానికి అనుగుణంగా మట్టి పరీక్షలు నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. సోక్‌పిట్లు, ఫార్మ్ పాండ్లను పెద్దఎత్తున చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 1.79 లక్షల మందికి ప్రతి నెల సుమారు రూ.46 కోట్ల మేర పింఛన్లు అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు 31 వరకు కొత్త పింఛన్ల కోసం వచ్చిన దరఖాస్తులను స్వీకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేసి పంపిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన క్రింద 70,620 గ్యాస్ కనెక్షన్లు అందించినట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో 4.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, బయో మెట్రిక్ విధానం ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని వివరించారు. గత ఏడాది కాలంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేసి రెండు లక్షల మందికి పైగా లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1,500 కొత్త ఇందిరమ్మ ఇళ్లు, 500 ఇళ్ల పైకప్పుల మార్పిడి పనులు మంజూరు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలో 3,968 ప్రసవాలు జరగగా, వాటిలో 1,747 ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగాయని వివరించారు. పోషకాహార పునరావాస కేంద్రం ద్వారా 61 మంది చిన్నారులకు చికిత్స అందించామని, ఆర్‌బీఎస్‌కే కార్యక్రమం క్రింద సుమారు 62 వేల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో 100 శాతం మరుగుదొడ్లు, త్రాగునీరు, విద్యుత్, ఇతర ప్రాథమిక వసతులు కల్పిస్తున్నామని అధికారులు తెలిపారు. క్షేత్రస్థాయిలో గుర్తించిన లోటుపాట్లను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, నామినేటెడ్ సభ్యులు, జిల్లా అధికారులు, సర్పంచులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలి

**సింగరేణి సంస్థ డైరెక్టర్ (పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు**

మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, గని అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటే శ్వర్లు అన్నారు. ఆయన బుధవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో కలసి ఆయన పీకేఓసీ4, ఎంఎన్‌జీఓసీ, పీకేఓసీ2 గనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పీకేఓసీ2 సంప్‌లో నిల్వ ఉన్న 290 కోట్ల గ్యాలన్ల నీటిని తోడేసేం దుకు పంపులను హైర్ చేసుకోవాలని, ఎంఎన్‌జీఓసీ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కన్వేయర్ బెల్ట్, డస్ట్ సప్రెషన్ సిస్టమ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియాలో రోజుకు 40,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా స్థాయికి చేరుకోవా లని అన్నారు . బొగ్గులో మట్టి, రాళ్లు కలవకుండా నాణ్యత ప్రమాణాలు పాటిం చాలని, రక్షణ చర్యల్లో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో నిలిచిపోయిన 50 వేల టన్నుల బొగ్గు

మొదటి పేజీ తరువాయి..



కాస్ట్ లో ప్రతిరోజు ఉత్పత్తి అయ్యే 40 వేల టన్నుల బొగ్గు, రెండు లక్షల క్యూబిక్ మీటర్లఓవర్ బర్డెన్ కు తీవరాంతరాన్ని ఏర్పడింది. కిష్టారం ఓపెన్ కాస్ట్ లో రోజువారి ఉత్పత్తి అయ్యే 10,000 వేల టన్నుల బొగ్గు కు, 60 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ కు అంతరాయం ఏర్పడినట్లు జే వి ఆర్ ప్రాజెక్ట్ అధికారి, కిష్టారంప్రాజెక్టు అధికారి, ఎన్విఆర్ ప్రహ్లాద్, సునీల్ వర్మ లు తెలిపారు. వర్షం ప్రభావం మూలంగా వాహనాలు ఎక్కడకక్కడే నిలిచిపో యాయి. ఓసి లో చేరిన నీటిని పైపుల ద్వారా బయటికి తీపిస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు ప్రహ్లాద్, సునీల్ వర్మ లు తెలిపారు.

# మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యం

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు నాణ్యమైన వసతి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండలంలోని పెద్దగొల్లగూడెం గ్రామంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించి అక్కడి హాస్టల్, పాఠశాల వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం, విద్యార్థుల వసతి గదులు, హాస్టల్ పరిసరాలు తదితర ప్రాంతాలను ఎమ్మెల్యే పరిశీలించారు.



విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై పాఠశాల సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా హాస్టల్‌లో అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు విద్యా అవకాశాలను మరింత మెరుగుపరచడంతో పాటు, వారు పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకునేలా మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెద్దగొల్లగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో రాకపోకలకు సంబంధించిన ఇబ్బందులను పరిశీలించిన ఎమ్మెల్యే, గిరిజన ఆశ్రమ పాఠశాల లోపల అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాల ప్రాంగణంలో రహదారి సౌకర్యం మెరుగుపడితే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది రాకపోకలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని, వాటికి పరిష్కార మార్గాలను చూపించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎకరాకి 20 లక్షలు నష్టపరిహారానికి అంగీకరించిన కలెక్టర్

## హర్షం వ్యక్తం చేసిన సీతమ్మ సాగర్ భూ నిర్వాసిత రైతులు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త: ఆగస్టు19**

సీతమ్మ సాగర్ ప్రాజెక్టు అనుబంధ కరకట్టల నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఎకరాకి 20 లక్షలు నష్టపరిహారం చెల్లించడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ అంగీకరించినట్లు భూ నిర్వాసిత రైతులు తెలిపారు సీతమ్మ సాగర్ ప్రాజెక్టు మొదటి దశ భూసేకరణలో భూములు కోల్పోయిన రైతులకు కేవలం ఎనిమిది లక్షల రూపాయలే అప్పటి ప్రభుత్వం చెల్లించగా రెండో దశ భూసేకరణలో దుమ్ముగూడెం చర్ల మండలాలకు చెందిన పలువురు రైతులు భూములు కోల్పోతుండగా వీరికి నష్టపరిహారం చెల్లించేందుకు నష్టపరిహారం ప్రకటన చేసేందుకు పలుమార్లు రెండు మండలాలలో గ్రామ సభలు పెట్టి ఏజెన్సీ ప్రాంత భూములకు విలువ కట్టి రూపాయలు 11 లక్షల 80 వేల రూపాయలు నష్ట పరిహారం చెల్లిస్తావని అధికారులు రైతులు దృష్టికి తీసుకువెళ్లారు విలువైన భూములు కోల్పోతున్నామని ఆ భూములకి న్యాయమైన ధర కట్టి నష్టపరిహారం చెల్లించాలని రైతులు అధికారులు వేడుకున్నారు ఈ విషయంపై పలు పర్యాయాలు చర్ల దుమ్ముగూడెం మండలాల భూ



నిర్వాసితుల కమిటీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రాలు సమర్పించిన మేరకు ఆగస్టు 19వ తేదీన భూ నిర్వాసితులతో సమావేశం నిర్వహించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న ఈ భూమికి కనీసం ఎకరాకి 30 లక్షల రూపాయలు నష్ట పరిహారం చెల్లించాలని రైతులు తమ గోడును ఆయన వెల్లబుచ్చుకున్నారు ఈ సందర్భంగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట మాట్లాడుతూ నష్టపరిహారం విషయంలో రెండు పద్ధతులు ఉన్నాయని ప్రభుత్వం ప్రకటించిన నష్టపరిహారం తీసుకుంటూ భూమికి సరైన విలువ కట్టాలని లీగల్ సేల్ ని ఆశ్రయించవచ్చని లేదంటే స్థిరమైన నసపరిహారం తీసుకొని ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకోవాలని నష్టపహారం పెంపు కోసం ఎటువంటి కోర్టులను ఆశ్రయించడం కుదరదని ఈ రెండు పద్ధతిలో ఏ పద్ధతి కావాలో రైతులు నిర్ధారించుకోవాలని విజ్ఞప్తి చేశారు దీంతో జాయింట్ కలెక్టర్ నీటిపారుదల శాఖ అధికారులు ప్రస్తుత మార్కెట్ విలువను అంచనా వేసి ఆ విలువను నాలుగు రెట్లు పెంచి ఎకరం భూమికి 17 లక్షల 50వేల రూపాయలు చెల్లిస్తామని అధికారులు రైతులకు తెలిపారు రైతులు కనీసం 20 లక్షల రూపాయలు చెల్లించాలని ప్రాదేయపడ్డారు దీనికి సమ్మతించిన కలెక్టర్ అంకిత్ 20 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించడానికి అంగీకరించారు దీంతో సమావేశ మందిరంలో రైతులు తమ అంగీకారం కలెక్టర్ తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట సీతమ్మ సాగర్ ఈ ఈ దుమ్ముగూడెం చర్ల తాసిల్దార్లు ఎం అశోక్ కుమార్ శ్రీనివాస్ భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు కొమరం దామోదర్ రావు సాగి వెంకట రామచంద్రరాజు కొప్పినీడు రామకృష్ణ నీలాద్రి వర్మ శ్రీధర్ రామచంద్రరావు పూనెం నాగేశ్వరరావు మీడియం సుభద్ర ముక్కెర నాగమణి పూనెం భూపతిరావు పూనెం జగపతి తదితరులు పాల్గొన్నారు

# నకిలీ బంగారంతో ఫైనాన్స్ సంస్థకు టోకరా

## ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన సిసియస్ పోలీసులు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.**

నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి ఫైనాన్స్ సంస్థ నుంచి రుణాలు పొందుతూ మోసాలకు పాల్పడుతున్న ముఠాపై ఖమ్మం సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు సిసియస్ ఇన్స్పెక్టర్ ఎస్. రాజ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ముత్తుట్ ఫైనాన్స్ బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదు మేరకు సిసియస్ ఏసీపీ మహ్మద్ సర్వర్ పర్యవేక్షణలో విచారణ జరిపి ఈ కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి 11 నకిలీ బంగారు ఉంగరాలు, మొత్తం 35.8 గ్రాముల బరువు, సుమారు రూ.4 లక్షల విలువైన ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీసీఎస్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం..



నిందితులు నకిలీ బంగారు ఆభరణాలను సిద్ధం చేసుకుని వాటిని అసలైన బంగారంగా చూపిస్తూ నగరంలోని ముత్తుట్ గోల్డ్ లోన్ సంస్థల్లో తాకట్టు పెట్టి రుణాలు పొందిన్నట్లు దర్యాప్తులో వెల్లడైందన్నారు. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడిగా ఇసంపల్లి సాయివంశీ (34) షేక్ మహబూబ్ (33), జూపల్లి రాము (35)లను అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో కొక్కిరేణి సందీప్ (27), ముండాడ రామచందర్ (39) పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు కొనసాగుతోందని తెలిపారు. కేసు దర్యాప్తులో చురుకుగా పనిచేసిన ఎస్ఐ వంశీ, హెడ్ కానిస్టేబుల్ ఓం ప్రకాశ్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, హరి, జానీ, నరసింహారావు, శ్రీధర్, సతీష్ తదితరులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## సెర్ప్ సిసి పై హత్యాయత్నం

### కత్తితో గాయపరిచి పారిపోయిన నిందితుడు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త: (ఆగస్టు 19)**



సెర్ప్ లో సీసీగా పనిచేస్తున్న దుమ్ముగూడెం గ్రామానికి చెందిన గౌరారపు నరసింహారావు అనే వ్యక్తిని లక్ష్మీ నగరం గ్రామానికి చెందిన ఉప్పాడ హర్షిత్ రెడ్డి అనే యువకుడు కత్తితో గాయపరిచి హత్యాయత్నం చేశాడు ఈ సంఘటన దుమ్ముగూడెం మండలంలో సంచలనం రేపింది తన కుమార్తె ను వేధిస్తు వెంటపడుతున్నాడని నరసింహారావు గత నాలుగు నెలల క్రితం పోలీసుల దృష్టికి తీసుకువెళ్లాడు దీంతో దుమ్ముగూడెం పోలీసులు హర్షిత్ రెడ్డిని పిలిచి కౌన్సిలింగ్ ఇచ్చారు ఇదిలా ఉండగా మంగళవారం రాత్రి సమయంలో నిందితుడు హర్షిత్ రెడ్డి దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న గౌరారపు నరసింహారావు ఇంటికి వెళ్లి కత్తితో దాడి చేశాడు విషయాన్ని బయటకు చెబితే కుటుంబ సభ్యులను కూడా చంపుతానని బెదిరించాడు తీవ్రంగా గాయపడిన నరసింహారావును నిందితుడు ద్విచక్ర వాహనంపై తీసుకొని వెళ్ళాడు గ్రామంలో రోడ్డు పక్కన ద్విచక్ర వాహనంను నరసింహారావును వదిలి పారిపోయాడు చుట్టుపక్కల ప్రజలు ఇది గమనించి తీవ్ర గాయాలతో బాధపడుతున్న నరసింహారావును దుమ్ముగూడెం పిహెచ్సికి తరలించారు అక్కడ ప్రాథమిక చికిత్సలు నిర్వహించిన అనంతరం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు జరిగిన సంఘటనపై దుమ్ముగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఇదిలా ఉండగా నిందితున్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం గాయపడి చికిత్స పొందుతున్న నరసింహారావు ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది.

# తల్లాడలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

## మండల కమిటీని సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్

**తల్లాడ ఆగస్టు 19 :ప్రభాత వార్త**

ప్రపంచ ఫోటోగ్రఫీ 187వ దినోత్సవాన్ని తల్లాడ మండలంలో ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లాడలో జాతీయ జెండాను మండలాధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధురమైన జ్ఞాపకాలను ఫోటో అండ్ వీడియో ద్వారా చిరకాలం గుర్తుంచుకోవచ్చునని అన్నారు. అనంతరం ఖమ్మంలోని భక్త రామ కళాక్షేత్రంలో తల్లాడ మండల కమిటీకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్లు ఎండి ఆసిఫ్, గుమ్మా రామకృష్ణలను శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఫోటోగ్రఫీ రాష్ట్ర అధ్యక్షులు షేక్. హుస్సేన్, జిల్లా అధ్యక్షులు మారగాని వెంకట్, తిరుపతి రావు, కనకారావులు తల్లాడ మండల కమిటీకి శుభాకాంక్షలు తెలిపి జ్ఞాపికలను అందించారు. ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు షేక్. ఆసిఫ్, గుమ్మా నరేష్, గురజాల నారాయణరావు, గోపిశెట్టి నరేష్, కిషోర్, శీలం కరుణాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## కళాశాల పరిశుభ్రతపై ప్రత్యేక నజర్

భద్రాచలం, ఆగస్టు 19(ప్రభాతవార్త):



కళాశాల పరిశుభ్రత, విద్యార్థినుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సూచించారు. బుధవారం భద్రాచలంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, డార్మెటరీ, వంటశాల, డైనింగ్ హాల్, మరుగుదొడ్లు, పరిసరాలను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థినులకు వేడి వేడి ఆహారం సమయానికి అందించాలని ఆదేశించారు. వంట సిబ్బంది పరిశుభ్రత పాటిస్తూ వంటగదిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కళాశాల పరిసరాల్లో చెత్త, పిచ్చిమొక్కలు తొలగించి నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ఏఎన్ఎం 24 గంటలు విద్యార్థినులకు అందుబాటులో ఉండాలని తెలిపారు. విద్యార్థినులు సెల్‌ఫోన్లలో సమయం వృథా చేయకుండా చదువుపైనే దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షి ంచారు. బయటి వ్యక్తులు కళాశాలలోకి రాకుండా 24 గంటలూ వాచ్‌మెన్ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. మిషన్ భగీరథ నీటిని ఎప్పటికప్పుడు పరీక్షి ంచాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు.

## ఐటీడీఏ పీవో బి.రాహుల్ జన్మదిన వేడుకలు ఘనంగా

### గిరిజన సంక్షేమానికి విశేష కృషి: అధికారుల ప్రశంసలు

భద్రాచలం, ఆగస్టు 19(ప్రభాతవార్త):

భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ 33వ జన్మదిన వేడుకలను ఐటీడీఏ యూనిట్ అధికారులు, సిబ్బంది బుధవారం ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ సమావేశ మందిరంలో అధికారులు, సిబ్బంది సమక్షంలో జ్యోతి వెలిగించి కేక్ కట్ చేశారు. గిరిజన సంక్షేమ పథకాల అమలులో విశేష కృషి చేస్తూ, కోయ భాష, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యత కల్పిస్తున్న రాహుల్ సేవలను అధికారులు కొనియాడారు. గిరిజన మహిళల ఆర్థిక స్వావలంబన కోసం 'భద్రగిరి మార్ట్' ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచేందుకు ట్రైబల్ మ్యూజియం ఏర్పాటులో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అనంతరం అధికారులు, సిబ్బంది రాహుల్‌కు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్‌రాజ్, ఎస్‌డీసీ ఆనంద్‌కుమార్, ఏవో సున్నం రాంబాబు, ఏపీవో పవర్ వేణు, ఏడీఎంహెచ్‌వో సైదులు, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, హెచ్‌ఎన్‌టీసీ ఉదయ్‌కుమార్, ఏఏవో సంతోష్, ఏటీడీవో రాధమ్మ, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు, డీఎస్‌వో ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆదినారాయణతో పాటు వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పచ్చని భద్రాచలమే లక్ష్యం

### మొక్కలు నాటి భవిష్యత్ తరాలకు పచ్చని భద్రాచలం అందిద్దాం
### ఐటీడీఏ పీఓ రాహుల్

భద్రాచలం, ఆగస్టు 19(ప్రభాతవార్త):



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటి, వాటిని సంరక్షి ంచడం ద్వారా భవిష్యత్ తరాలకు పచ్చని భద్రాచలాన్ని అందించాలని ఐటీడీఏ పీఓ రాహుల్ ఐఏఎస్ పిలుపునిచ్చారు. భద్రాచలం పాత మార్కెట్ సెంటర్‌లోని భద్రాద్రి గిరిజన మార్ట్ ప్రాంగణంలో బుధవారం గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను వివరించారు. పట్టణంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రీన్ భద్రాద్రి చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు. కేవలం మొక్కలు నాటడంతో కార్యక్రమం పూర్తికాదని, వాటిని సంరక్షి ంచి ఆరోగ్యంగా పెరిగేలా చూడాల్సిన బాధ్యత కూడా అందరిపైనా ఉందన్నారు. పచ్చదనం పెంపొందితే పర్యావరణ సమతుల్యతతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. "ఒక్క మొక్క నాటి.. భవిష్యత్తును కాపాడుదాం" అనే సందేశంతో చేపడుతున్న హరిత కార్యక్రమాలకు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, యువత, వృక్ష ప్రేమికులు సమష్టిగా సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, కార్యదర్శి భూక్యా రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి, గొల్ల భూపతిరావు, వ్యవస్థాపక సభ్యులు జి. రాజారెడ్డి, గంగాధర వీరయ్య, కృష్ణార్జునరావు, డాక్టర్ కృష్ణప్రసాద్, తుమ్మలపల్లి సావిత్రి, లక్ష్మి, తులసి, పూసం రవికుమారి, పద్మ, పద్మావతి, పద్మప్రియ, టాటా మ్యాజిక్ అసోసియేషన్ సభ్యులు, గ్రీన్ భద్రాద్రి ఫౌండర్స్, పూర్వ కార్యవర్గ సభ్యులు, దాతలు, వృక్ష ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

## బీఈడీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

### ఈనెల 25 వరకు దరఖాస్తుల స్వీకరం100 సీట్లు
### మెరిట్ ఆధారంగా ఎంపిక

భద్రాచలం, ప్రభాత వార్త:



ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతాల గిరిజన పట్టభద్రుల కోసం భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక గిరిజన బీఈడీ కళాశాలలో 202628 విద్యా సంవత్సరానికి 28వ బ్యాచ్‌లో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్లు ఐటీడీఏ పీవో బి.రాహుల్ తెలిపారు. రెగ్యులర్ రెండేళ్ల బీఈడీ కోర్సులో మొత్తం 100 సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతాల గిరిజన పట్టభద్రులు, డిగ్రీలో కనీసం 40 శాతం మార్కులు సాధించిన వారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. డిగ్రీలో సాధించిన మెరిట్ ఆధారంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. మహిళలకు ప్రత్యేక కేటగిరీ కింద సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు. దరఖాస్తులు, ప్రాస్పెక్టస్‌ను ఏటూరునాగారం, ఉట్నూర్, మన్ననూరు ఐటీడీఏ కార్యాలయాలతో పాటు భద్రాచలంలోని గిరిజన బీఈడీ కళాశాలలో ఉచితంగా పొందవచ్చన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 25లోగా సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 8247528404, 8247798370, 9912272959, 9959575539 నంబర్లను సంప్రదించాలని పీవో కోరారు.

## మహిళ ఫోటోగ్రాఫర్‌కు సన్మానం

దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 19)



ఫోటోగ్రఫీ రంగంలో తనదైన ముద్ర వేస్తూ, మహిళా ఫోటోగ్రాఫర్‌గా విశేష ప్రతిభ కనబరుస్తున్న లక్ష్మీ ౯నగరం గ్రామంలో నున్న లోహిత డిజిటల్స్ ఫోటోగ్రాఫర్ పూదోట కృష్ణవేణి ని ఫోటోగ్రాఫర్స్ డే సందర్భంగా టీపీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోఆర్డినేటర్ కనుబుద్ది దేవా బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారుమహిళలు ఏ రంగంలోనైనా తమ ప్రతిభను చాటగలరని నిరూపిస్తూ ఫోటోగ్రఫీ రంగంలో అంకితభావంతో ముందుకు సాగుతున్న పూదోట కృష్ణవేణి ప్రతిభ అభినందనీయం అని ఆయన అన్నారుఈ సందర్భంగా ఆమెకు ఫోటోగ్రాఫర్స్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి లంక అబ్బులు బైరెడ్డి సీతారామారావు లంక రాంప్రసాద్ వాసం రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

### ఆశ్రమ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఉపసర్పంచ్ గుండె వెంకన్న

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని బూర్గంపహాడ్ ఉపసర్పంచ్ గుండె వెంకన్న సూచించారు. బూర్గంపహాడ్ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను బుధవారం ఆయన సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా భోజనం నాణ్యత, వంటగది పరిసరాల పరిశుభ్రత, ఆహార తయారీ విధానాన్ని పరిశీలించిన ఉపసర్పంచ్ అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహారాన్ని రుచి చూశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ రుచికరమైన, పరిశుభ్రమైన, పౌష్టికాహారం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, వంట సిబ్బందికి సూచించారు. భోజనం తయారీలో ఏమాత్రం నిరక్ష ్యం వహించినా సహించేది లేదని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు .పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, మంచినీటి వసతి, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాల పంపిణీ, హాస్టల్ సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే ఉపాధ్యాయులు లేదా స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. పాఠశాలలో మిగిలి ఉన్న చిన్నపాటి సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఉపసర్పంచ్ హామీ ఇచ్చారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారం, అవసరమైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవంలో పాల్గొన్న తుమ్మల యుగంధర్

ప్రభాతవార్త గాంధీ చౌక్ ఆగస్టు 19.



187 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా స్థానిక 44 వ డివిజన్ లో గల భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగేందర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కాంగ్రెస్ నాయకులు పాలెపు వెంకటరమణ, కమర్థపు మురళి డివిజన్ కాంగ్రెస్ నాయకులు, ఇతర కాంగ్రెస్ నాయకులు మరియు ఖమ్మం జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# సర్ ఫేజ్ 2 పై అప్రమత్తంగా ఉండాలి

**కాంగ్రెస్ శ్రేణులకు ఏ ఐ సి సి కార్యదర్శి సచిన్ సావంత్ పిలుపు**

**ఉమ్మడి ఖమ్మం జిల్లాల రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశానికి హాజరైన మంత్రులు ఎమ్మెల్యేలు**




**ఖమ్మం ఆగస్టు 19, ప్రభాత వార్త:**

సర్ ఫేజ్ 2 పై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఏ ఒక్కరు కూడా నిరక్ష ్యంగా ఉండరాదని, పార్టీని పటిష్ఠం చేసేందుకు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏ ఐ సి సి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి సచిన్ సావంత్ పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఖమ్మం కార్పొరేషన్ అద్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి ల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సచిన్ సావంత్ మాట్లాడుతూ... గత సమావేశంలో తీసుకొన్న చర్యలు, పూర్తి అయిన పనుల పురోగతిని సమీక్షి ంచి ,పెండింగ్ లో ఉన్న అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం (బి జె పి) కుట్రలో భాగంగా ప్రత్యేక ఓటర్ జాబితా సమగ్ర సవరణ (సర్) ఫేజ్ 2 కార్యాచరణపై దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా సర్ ఫేజ్ 2 పై జిల్లాలోని అన్ని నియోజకవర్గాల స్థాయిలో జరుగుతున్న సన్నద్ధతను సమీక్షి ంచాలని , జిల్లా స్థాయిలో అమలు పర్యవేక్షణ వ్యూహాన్ని ఖరారు చేశారు. అసెంబ్లీ కో ఆర్డినేటర్లు ,మండల, డివిజన్ అధ్యక్షులు, బూత్ లెవెల్ సూపర్ వైజర్



లు, బూత్ లెవెల్ ఏజెంట్లకు స్పష్టమైన బాధ్యతలను కేటాయించి సర్ ఫేజ్ 2 పై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని దిశా నిర్దేశం చేయాలని జిల్లా అధ్యక్షులను కోరారు, అదే విధంగా ఆగష్టు 25 వ తేదీ లోపు మండల, టౌన్, గ్రామ కమిటీలను పూర్తి చేయాలని అన్నారు. అనంతరం రెవెన్యూ శాఖ మంత్రి వర్యులు మా5లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం (బి జె పి) , బి ఆర్ సి పార్టీలు సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని అటువంటి విమర్శలను తిప్పి కొట్టాలని, కాంగ్రెస్ పార్టీ, నాయకులు ,కార్యకర్తలు సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ , రాంరెడ్డి గోపాల్ రెడ్డి, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, శాసనమండలి సభ్యులు బాలసాని లక్షీ ్మనారాయణ, శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, మున్సిపల్ చైర్మన్ లు కాపా చంద్రకళ, ధారావత్ మోహన్ నాయక్, మహ్మద్ రహనాభేగం, ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు, అనుబంధ సంఘ అధ్యక్షులు దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, డాక్టర్ కాపా మురళి కృష్ణ, పుచ్చకాయల వీరభద్రం, బొడ్డు బొందయ్య సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ లు పాల్గొన్నారు.




## ఖమ్మం కు వచ్చిన ఏఐసీసీ సెక్రటరి సచిన్ సావంత్

**ఖమ్మం టౌన్, ఆగష్టు 19, ప్రభాత వార్త :**



ఖమ్మం పట్టణం లో బుధవారం జరిగిన డిసిసి పిఏసి సమావేశానికి ముఖ్య అతిధి గా ఏ ఐ సీసీ సెక్రటరి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సహ ఇంచార్జి సచిన్ సావంత్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి నివాసంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ సచిన్ సావంత్ ను మర్యాద పూర్వకంగా కాలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం డిసిసి అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఎండీ ఖాదర్ బాబా, జిల్లా నాయకులు కమర్తపు మురళీ షేక్, ముజీబ్ పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాల తయారీ

# కేంద్రాన్ని ప్రారంభించిన తుమ్మల యుగంధర్

**మట్టి గణపతి విగ్రహాలను ప్రోత్సహించాలి**

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ ఆగస్టు 19.**

ఖమ్మం నగరంలోని రాపర్తి నగర్ లో ఏర్పాటు చేసిన మట్టి గణపతి విగ్రహాల తయారీ కేంద్రాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్ ఈ రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా తుమ్మల యుగంధర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల ను ప్రతి ఒక్కరు మట్టి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మన సాంప్రదాయాల్లో మట్టి గణపతి విగ్రహాలు ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉందని, ప్రకృతితో ముడిపడి ఉన్న మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని అన్నారు. మట్టి విగ్రహాలు నీటిలో సులభంగా కలిసిపోయి పర్యావరణానికి పెద్దగా హాని కలిగించాలని, అలాగే అదే సమయంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయన రంగులతో తయారు చేసే విగ్రహాల వల్ల నదులు, చెరువులు, ఇతర జల వనరులు కలుష్నిత అయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. మట్టి గణపతిని ప్రతిష్టించడం ద్వారా మన ఆధ్యాత్మిక సాంప్రదాయాన్ని కొనసాగించడంతో



పాటు ప్రకృతి కూడా కాపాడినట్టు అవుతుందని పేర్కొన్నారు. ప్రతికుటుంబం తమ ఇంటిలో మట్టి గణపతి నీ ప్రతిష్టించేలా ప్రజల్లో అవగాహన పెంచాలని యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు ఈ విషయంలో ముందుకు రావాలని కోరారు. గణేష్ మండపాలు నిర్వాహకులు కూడా సాధ్యమైనంతవరకు మట్టి విగ్రహాల ను ప్రోత్సహించి పర్యావరణ ఉత్సవాలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. మట్టి గణపతి విగ్రహాల తయారీ ద్వారా సాంప్రదాయ కళాకారులకు ఉపాధి లభిస్తుందని, స్థానికంగా ఇటువంటి తయారీ కేంద్రాలను ప్రోత్సహించడం వల్ల కళాకారుల నైపుణ్యానికి గుర్తింపు లభించటం తో పాటు వారి కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచినట్లు అవుతుందని అన్నారు. అలాగే గణేష్ ఉత్సవాలను పర్యావరణ రహితంగా సాంప్రదాయ బ్నద్ధగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని తుమ్మల యుగంధ సూచించారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విగాతం కలుగకుండా ప్రజలందరూ పోలీస్ , అధికార యంత్రాంగానికి సహకరించాలని ప్రశాంతమైన వాతావరణంలో ఐక్యమత్యం తో ఉత్సవాలు నిర్వహించాలని కోరారు. మట్టి గణపతి మన సాంప్రదాయానికి ప్రత్యేక, పర్యావరణ పరిరక్షణకు బాట. అనే సందేశంతో ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటినుంచే ప్రకృతి పరిరక్షణ ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. రాపర్తి నగర్ లో మట్టి గణపతి విగ్రహాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చిన నిర్వాహకుడు దయాకర్ ను తుమ్మల యుగంధర్ ప్రత్యేకంగా అభినందించారు. మ ట్టి విగ్రహాల తయారీలో నైపుణ్యం కలిగిన కలకత్తా కళాకారులు సాంప్రదాయ పద్ధతుల విగ్రహాలను తయారీ రూపొందిస్తున్న తీరును ఆయన అభినందిస్తూ వారి కళా నైపుణ్యం పై కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తల్లాడ రమేష్, నగర కాంగ్రెస్ నాయకులు కమర్తపు మురళి, రాపర్తి శరత్, కన్నం ప్రసన్న కృష్ణ తో పాటు పలువురు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి టిడిపి కార్యకర్తకి పార్టీ అండగా ఉంటుంది

**డాక్టర్ వాసిరెడ్డి రాంనాదం**

**ఖమ్మం అర్బన్, ఆగస్టు18(ప్రభాత వార్త)**



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తకి పార్టీ అండగా ఉంటుందని ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం తెలిపారు. బుధవారం వత్సవాయి మండలం ఎన్టీఆర్ జిల్లా తాళ్లూరి మాజీ సర్పంచ్ సీనియర్ తెలుగుదేశం నాయకులు బొల్లా బాబూ రాజేంద్రప్రసాద్ (68) (పుల్లయ్య ) బ్రెయిన్ స్ట్రోకతో మృతి చెందిన విషయం తెలుసుకొని బాబూ బౌ తికాకాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించి కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతిని తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బొల్లా బాబు టీడీపీ నాయకులు గా 22సంవత్సరాలుగా తాళ్లూరి సర్పంచ్ గా సేవలందించిన బాబూప్రసాద్ మధిర ప్రాంత ప్రజలకు సుపరిచుతులని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో తిమ్మినేని రామారావు వాసిరెడ్డి ఉపేంద్ర జొన్నలగడ్డ మాజీ సర్పంచ్ లగడపాటి పుల్లారావు కాకర్వాయి మాజీ సర్పంచ్ తదితరులున్నారు




## భజన మందిరంలో ఉపాలయాల ప్రతిష్ఠా కార్యక్రమాలు ప్రారంభం

కొత్తగూడెం టౌన్, ఆగష్టు 19 ప్రభాతవార్త:



కొత్తగూడెం పట్టణంలోని శ్రీ పాండురంగ భజన మందిరం ప్రాంగణంలో శ్రీ రామలింగేశ్వర స్వామివారు, శ్రీ పార్వతీదేవి అమ్మవార్ల ఉపాలయాల ప్రతిష్ఠా కార్యక్రమాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నెల 19 నుంచి 23వ తేదీ వరకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్న కార్యక్రమాల్లో భాగంగా తొలిరోజు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 6 గంటలకు మంగళ వాయిద్యాలతో మంగళ తోరణాలు, ఆలయ అలంకరణ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు విఘ్నేశ్వర పూజ, పంచగవ్య దీక్షాంతం, గోపూజ, యాగశాల ప్రవేశం, అఖండ దీప స్థాపన, యాగశాల షోడశ స్తంభ పూజ, శాలా విహరణ తదితర కార్యక్రమాలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఈఓ కె. సులోచన, అర్చకులు, దేవాదాయ శాఖ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. మిగిలిన రోజుల్లోనూ వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.

## ఆటహాసంగా 6వ బెటాలియన్ ఎన్యువల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్

లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 19 ప్రభాతవార్త:

మండలంలోని 6వ బెటాలియన్ చాతకొండలో స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి.రమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడా పోటీల ప్రారంభానికి ముందు బెటాలియన్‌లోని అన్ని కంపెనీలకు చెందిన పోలీసు క్రీడాకారులతో కాంటింజెంట్ పరేడ్ నిర్వహించారు. అనంతరం బెటాలియన్ కమాండెంట్ గారు బెలూన్ లు ఎగరవేసి క్రీడలను ప్రారంభించడం జరిగింది. అనంతరం అన్ని కంపెనీలకు చెందిన పోలీసు క్రీడాకారులు తమ తమ సత్త చూపించేందుకు ఉత్సాహంగా క్రీడా పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ... పోలీసు సిబ్బందికి క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు. విధుల్లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు శారీరక దారుఢ్యం ఎంతో అవసరమని తెలిపారు. క్రీడల్లో ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని ఆకాంక్షి ంచారు. లో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ లు హెచ్.అబ్దుల్ రషీద్, బి.మరియదాసు, ఎ.వి.రమణయ్య, ఏ.ఓ సత్యవతి, ఆర్.ఐ లు , ఆర్.ఎస్. ఐ లు, బెటాలియన్ మినిస్టీరియల్ స్టాఫ్, బెటాలియన్ యూనిట్ హాస్పిటల్ స్టాఫ్, బెటాలియన్ పోలీసు సిబ్బంది, కుటుంబసభ్యులు, బెటాలియన్ లో పనిచేస్తున్న అవుట్సోర్సింగ్ సిబ్బంది




# సాంకేతిక విద్యను నిర్వీర్యం చేసే ఆలోచన మానుకోవాలి

**యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం ప్రతిపాదన సరి కాదు**

**జీవో నం.97ను రద్దు చేసి శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి**

**ఏఐఎస్ఎఫ్ కలెక్టరేట్ ముట్టడి విజయవంతం**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగష్టు 19 ప్రభాతవార్త:



సాంకేతిక విద్యాశాఖను నిర్వీర్యం చేసే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ కె షాహిద్, వరక అజిత్ డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలనే ఆలోచనను విరమించుకోవాలని కోరారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించి ప్రధాన రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే జీవో నం.97ను రద్దు చేయడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.సాంకేతిక విద్యను బలోపేతం చేసి, విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యార్థులు ఈసెట్ ప్రవేశ పరీక్ష రాసే అర్హత కోల్పోయి, కార్పొరేట్ కంపెనీల్లో తక్కువ వేతనాలకే పనిచేసే పరిస్థితులు దాపురిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్లొమా విద్యార్థులకు ఎంతో కాలంగా అమల్లో ఉన్న లాటరల్ ఎంట్రీ విధానాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. 1957 నుంచి ఎంతో మంది సాంకేతిక నిపుణులను తీర్చిదిద్దిన పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను కాపాడుకునేందుకు పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ కార్యాలయంలోని పరిపాలన అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, జిల్లా ఉపాధ్యక్షులు కోరిమి సంజయ్, జిల్లా సమితి సభ్యులు ఉమామహేశ్వర్, రాజు, కమల్, షబ్బీర్, నాయకులు కోమలి, మానస, మన్విత, శ్రీజ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**టీపీయుఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సురేష్**

జూలూరుపాడు, ప్రభాతవార్త, ఆగష్టు 19:



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షులు సురేష్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం టీపీయూఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన క్యాంపెయిన్ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పిఆర్సీని ఆరు నెలల్లోనే ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇంతవరకు సీపీఎస్ రద్దు చేయడం గాని, పీఆర్సీని ప్రకటించడం కానీ చెయ్యకపోగా ఉపాధ్యాయులకు రావాల్సిన ఏరియర్స్ ని కూడా ఇవ్వని పరిస్థితి ఉందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘం జిల్లా సభ్యులు శివరామకృష్ణ, కృష్ణ, సీతారాములు, బాబురావు తదితర పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల సాధనకు అన్ని సంఘాలతో కలిసి పోరాటం

**సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెకు వెనుకాడం**

**ఏఐటీయూసీ అధ్యక్ష, కార్యదర్శుల వెల్లడి**

**పీవీకే5 భూగర్భ గని గేట్ మీటింగ్లో వాసిరెడ్డి, కొరిమి**

రుద్రంపూర్, ఆగష్టు 19 ప్రభాతవార్త:



సింగరేణి కార్మికుల ప్రధాన సమస్యలను ప్రభుత్వం, యాజమాన్యం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే అన్ని కార్మిక సంఘాలతో కలిసి సమ్మెకు వెళ్లేందుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు. పీవీకే5 భూగర్భ గని వద్ద బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. కార్మికులపై పెర్క్స్ పు విధిస్తున్న ఆదాయపన్ను సమస్యను పరిష్కరించాలని, సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం, యాజమాన్యం సహకరించాలని కోరారు. ఉద్యోగుల పేర్లలో ఉన్న తప్పులను సరిచేయడంతోపాటు సింగరేణి లాభాల్లో కార్మికులకు 40 శాతం వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణికి ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.56 వేల కోట్లను వెంటనే చెల్లించాలని కోరారు. అర్హులైన కార్మికులకు మెడికల్ ఇన్వాలిడేషన్ అందేలా ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ అంశాన్ని సమ్మె నోటీసులో ప్రధాన డిమాండ్‌గా చేర్చి ఏఐటీయూసీ పోరాటం చేయడంతో యాజమాన్యం ప్రతి నెలా మెడికల్ బోర్డు నిర్వహించేందుకు అంగీకరించిందన్నారు. ఇది కార్మికుల పోరాట ఫలితమని పేర్కొన్నారు. సింగరేణిలో 15 ఏళ్లుగా కొత్త గని ప్రారంభం కాకపోవడం వల్ల కార్మికులతోపాటు వారిపై ఆధారపడిన వ్యాపారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కొత్త గనులు ప్రారంభించకపోతే సంస్థ ఉత్పత్తి సామర్థ్యం, ఉద్యోగ అవకాశాలపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. 12వ వేతన బోర్డు ఏర్పాటులో కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని ఏఐటీయూసీ వ్యతిరేకిస్తోందన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెరుగైన వేతనాలు, సౌకర్యాలు కల్పించేలా వెంటనే చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. నాలుగు లేబర్ కోడ్‌లతో వేతన బోర్డును అనుసంధానం చేసి కార్మిక హక్కులను దెబ్బతీయడాన్ని అంగీకరించబోమన్నారు. వేజ్ బోర్డులో మాట్లాడేందుకు 51 శాతం కార్మికుల ఓటింగ్ తప్పనిసరి అనే నిబంధనను ప్రశ్నించారు. కార్మికుల సమస్యలపై చర్చించే హక్కు ప్రతి గుర్తింపు పొందిన సంఘానికి ఉండాలని స్పష్టం చేశారు. గనుల్లో అవసరమైన సేఫ్టీ పరికరాలను సకాలంలో అందించకుండా కార్మికుల భద్రతతో చెలగాటం ఆడటం సరికాదన్నారు. ఆధునిక, నాణ్యమైన భద్రతా పరికరాలను అందుబాటులో ఉంచాలని, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.సింగరేణి నుంచి ప్రభుత్వాలకు వేల కోట్ల రూపాయలు చెల్లిస్తున్నప్పటికీ కార్మికుల జీతాల కోసం బ్యాంకుల నుంచి ఓవర్‌డ్రాఫ్ట్ తీసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందో యాజమాన్యం వివరించాలని కోరారు. సంస్థ ఆర్థిక పరిస్థితిపై కార్మికులకు పూర్తి వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. గేట్ మీటింగ్ అనంతరం ఏఐటీయూసీ నాయకులు జీఎం వెంకట రమణను కలిసి పీవీకే5 గనిలో నెలకొన్న వెంటిలేషన్ సమస్యపై చర్చించారు. కార్మికుల భద్రతకు సంబంధించిన ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఏరియాలోని ఇతర సమస్యలను కూడా జీఎం దృష్టికి తీసుకెళ్లారు. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు ఏఐటీయూసీ సిద్ధంగా ఉందని నాయకులు తెలిపారు. ప్రభుత్వం, యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. లేకుంటే అన్ని కార్మిక సంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి సమ్మెను ఉధృతం చేస్తామని వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, ఏరియా వైస్ ప్రెసిడెంట్ కత్తెర్ల రాములు, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, ఆఫీస్ బేరర్ నాగేశ్వరరావు, ఏరియా వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి మధుకృష్ణ, జీఎం ఆఫీస్ పిట్ కార్యదర్శి సౌజన్య, మైనింగ్ స్టాఫ్ ఇన్‌చార్జి సాయి పవన్, సేఫ్టీ కమిటీ సభ్యులు రామచందర్, సుమన్, ఎస్.రమేష్, నరేందర్, సురేందర్‌రెడ్డి, సంజీవ్, ప్రశాంత్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## విద్యార్థుల ఉన్నత లక్ష్యాల నేర్వరచుకోవాలి

## డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు

బోనకల్, ప్రభాతవార్త :

నషా ముక్త యువ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రక్షా హాస్పిటల్ ప్రముఖ వైద్యులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలను వివరించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని, డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని ఆశయ సాధన దిశగా ముందుకు సాగాలని సూచించారు. పిల్లల ప్రవర్తనలో అనుమానాస్పద మార్పులు కనిపిస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండి అవసరమైతే వైద్యుల సలహా తీసుకోవాలని తెలిపారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటమే నషా ముక్త్ యువ అభియాన్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలోని వంద మంది విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అట్లూరి గోపీచంద్, ఉపాధ్యాయులు నరసింహారావు, బానోతు రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి

## 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలి

## సిపిఐ మండల కార్యదర్శి యంగల

బోనకల్, ప్రభాతవార్త :



నాలుగు దశాబ్దాలుగా చాలీచాలని వేతనాలతో గ్రామపంచాయతీ కార్మికులు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. బోనకల్ ఎంపీడీవో కార్యాలయం ఎదుట రెండో రోజు కొనసాగుతున్న కార్మికుల నిరసనకు ఆయన సంఘీభావం తెలిపారు. ఒకే కార్మికుడితో అన్ని రకాల పనులు చేయిస్తున్న 'మల్టీపర్పస్' విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 51ను సవరించి ప్రతి నెల 5వ తేదీలోపు వేతనాలు చెల్లించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ధర్నాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్ లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

బోనకల్, ప్రభాతవార్త :

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బోనకల్లు మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ తమ్మారపు బ్రహ్మం.. ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే (డాకూరే) చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మండల అధ్యక్షుడు చిత్తోజి శ్రీనివాసరావు అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సారిక చైతన్య, మండల కోశాధికారి కొంగల తిరుపతిరావుల మండల సీనియర్ ఫోటోగ్రాఫర్లు మోదుగు వాసు, బల్లి వెంకన్న, గుడిది రామారావు, గంగులు గోపాలస్వామి, గుగులోతు కిషోర్ తదితరులు పాల్గొని ఫోటోగ్రఫీ పితామహుడికి పూలు సమర్పించి నివాళులర్పించారు.



# పీడీఎస్ బియ్యాన్ని బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తిపై పీడీ యాక్ట్ : పోలీస్ కమిషనర్

ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త.



పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసి నిల్వ చేయడం, అంతర్రాష్ట్రాలకు తరలించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తూ అక్రమంగా ఆర్థిక లాభాలు ఆర్జిస్తున్న కాజా రామారావు !! జయంతి రామారావుపై పీడీ యాక్ట్‌ను అమలు చేసినట్లు ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా, వీరులపాడు మండలం, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నిందితుడు కాజా రామారావు రేషన్ డీలర్లు, వారి ఏజెంట్ల ద్వారా కార్డుదారులకు అందాల్సిన సబ్సిడీ పీడీఎస్ బియ్యాన్ని అక్రమంగా సేకరించేలా లబ్ధిదారుల బయోమెట్రిక్ వేలిముద్రలను దుర్వినియోగం చేసి బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయిస్తున్నట్లు తెలిపారు. 2026 ఏప్రిల్ 28 నుంచి మే 26 వరకు ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలోని కల్లూరు, తల్లాడ, ఎర్రుపాలెం, చంద్రుగొండ పోలీస్ స్టేషన్లలో నిందితుడిపై పీడీఎస్ బియ్యం అక్రమ కొనుగోలు సంబంధించి మొత్తం ఐదు కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఈ కేసుల్లో భారతీయ న్యాయ సంహిత (తీవిళీ), ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ (నిదితి), తెలంగాణ పీడీఎస్ కంట్రోల్ ఆర్డర్స్‌కు సంబంధించిన వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గతంలోనూ ఇదే తరహా కేసులు నిందితుడిపై 2024లో కూడా ఖమ్మం జిల్లాలోని తల్లాడ, కల్లూరు పోలీస్ స్టేషన్ల పరిధిలో పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి సంబంధించి మరో రెండు కేసులు నమోదయ్యాయని, అయినప్పటికీ తన అక్రమ కార్యకలాపాలను మార్చుకోకుండా కొనసాగించినట్లు తెలిపారు. ఇలాంటి కార్యకలాపాల ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఉద్దేశించిన ఆహార భద్రత వ్యవస్థకు తీవ్ర విఘాతం కలుగుతోందని, సమాజానికి అవసరమైన నిత్యావసర వస్తువుల సరఫరా వ్యవస్థను కూడా ప్రతికూలంగా ప్రభావితం చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితుడిపై గతంలో పలుమార్లు కేసులు నమోదు కావడంతో పాటు, తీవిళీళీ సెక్షన్ 35(3) కింద నోటీసులు జారీ చేసినప్పటికీ తన ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని, ఈ నేపథ్యంలో పీడీ యాక్ట్ అమలు చేసి సత్తుపల్లి రూరల్ సిఐ ముత్తులింగం కాజా రామారావును బుధవారం అదుపులోకి తీసుకోని హైదరాబాద్‌లోని చంచల్‌గూడ సెంట్రల్ జైలు తరలించడం జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు అందాల్సిన బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేయడం, నిల్వ చేయడం, బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.




# విద్యార్థినిలకు కెనరా బ్యాంక్ స్కాలర్షిప్ లు

మధిర ఆగస్టు 19 ప్రభాతవార్త



ప్రతిభ ఆధారంగా ప్రథమంగా నిలిచిన ఎస్సీ ఎస్టీ విద్యార్థినిలకు బుధవారం మధిర కెనరా బ్యాంక్ స్కాలర్షిప్ లను అందజేసింది. మున్సిపాలిటీ పరిధిలోని మడుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతూ గత విద్యా సంవత్సర వార్షిక పరీక్షలలో వారి ప్రతిభ ఆధారంగా ఎంపిక చేసిన ఏడుగురు విద్యార్థులకు పురస్కారాలను బ్యాంకు మేనేజర్ బాబ్జి అందజేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట నరసింహారావు అధ్యక్షత వహించారు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ బాలికల విద్యను ప్రోత్సహించడానికి ఇలాంటి స్కాలర్షిప్లు వారికి ఎంతగానో ఉపకరిస్తాయని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. మేడా వైష్ణవి మోదుగు సంజన యేసుపోగు షారోన్ జక్కి అక్షకనకపుడి నిహారిక యేసుపోగు సవిపాఠశాల విద్యార్థులకు స్కాలర్షిప్స్ అందించిన కెనరా బ్యాంక్ మేనేజర్ యాజమాన్యానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# శ్రీనిధిలో పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

## ఉపాధి కోసం నాణ్యమైన శిక్షణ ఇవ్వాలనేది లక్ష్యం

మధిర ఆగస్టు 19 ప్రభాతవార్త

నిరుద్యోగులైన యువతకు ఉపాధి అవకాశాలను సంపాదించుకునేందుకు అవసరమైన నాణ్యమైన శిక్షణను అందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్నామని విద్యాసంస్థల అధినేత ఇది అనిల్ కుమార్ నెహ్రూ అన్నారు. బుధవారం మధిరలోని శ్రీనిధి డిగ్రీ కళాశాల లో పోటీ పరీక్షలకు అవసరమైన 45 రోజుల శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. శ్రీనిధి జూనియర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో డిగ్రీ విద్యార్థుల కోసం ఈ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు అనిల్ నెహ్రూ తెలిపారు. డిగ్రీ విద్యార్థులు కళాశాల విద్యతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల కోసం నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు ముందుగానే సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులకు సరైన మార్గదర్శకత్వం, నాణ్యమైన శిక్షణ అందించాలనే ఉద్దేశంతో ఈ 45 రోజుల ప్రత్యేక కోచింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ శిక్షణలో పోలీస్ కానిస్టేబుల్, సబ్‌ఇన్‌స్పెక్టర్ , ఫారెస్ట్, బ్యాంకింగ్, ఆర్‌ఆర్బి తదితర పోటీ పరీక్షలకు సంబంధించిన అంశాలపై నిపుణులైన అధ్యాపకులతో శిక్షణ అందించనున్నారు. ప్రతిరోజూ ఉ.9:30 గం.ల నుంచి సా 4గం.ల వరకు తరగతులు నిర్వహించడంతో పాటు, మోడల్ పరీక్షలు, ప్రాక్టీస్ టెస్టులు ప్రత్యేక మెటీరియల్ అందించనున్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివి పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో డిగ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.



# రోడ్లపై గోవుల సంచారం.. మరో ప్రమాదం

## గోవుల యజమానులను పిలిపించి రోడ్లపై వదలకుండా చర్యలు తీసుకోవాలి





**సారపాక, ప్రభాతవార్త:**
సారపాక ప్రధాన రహదారులపై గోవులను విచ్చలవిడిగా వదిలేయడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై గోవుల సంచారాన్ని నియంత్రించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాజాగా గత రాత్రి సమయంలో రోడ్డుపై సంచరిస్తున్న గోవులు సారపాక బసప్ప క్యాంపు కు చెందిన నాగేశ్వరరావు ద్విచక్ర వాహనానికి అడ్డుగా రావడంతో వాహనదారుడు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగించింది. రాత్రివేళల్లో రోడ్లపై గోవులు కనిపించకపోవడంతో వాహనదారులు మరింత ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికే గోవులను వాహనాలు ఢీకొన్న ఘటనలు చోటుచేసుకోగా, తాజాగా ద్విచక్ర వాహనదారుడు తీవ్రంగా గాయపడటంతో సమస్య తీవ్రత మరోసారి వెలుగులోకి వచ్చింది. మరో పెద్ద ప్రమాదం జరిగి ప్రాణనష్టం సంభవించేలోపే పాలకవర్గం, పంచాయతీ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. రోడ్లపై గోవులను వదిలేస్తున్న యజమానులను గుర్తించి పిలిపించి, ఇకపై గోవులను రహదారులపై వదలకుండా స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గోవుల యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించే వారిపై స్థానికంగా అమలులో ఉన్న నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద సంచరిస్తున్న గోవులను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు పంచాయతీ అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందుగానే చర్యలు తీసుకోవాలి. గోవుల యజమానులను పిలిపించి బాధ్యతను గుర్తుచేసి, రోడ్లపై గోవుల సంచారాన్ని నియంత్రించేలా పంచాయతీ పాలకవర్గం, అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని సారపాక ప్రజలు కోరుతున్నారు.



# పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

## మంత్రి పొంగులేటికి సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ వినతి

**ప్రభాత వార్త, ఖమ్మం రూరల్:**
ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం వెంటనే స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు. ఈ మేరకు బుధవారం పల్లెగూడెం మున్సిపాలిటీ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దండి సురేష్ మాట్లాడుతూ.. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో అనేక మంది పేదలు సొంత ఇంటి స్థలం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలు లేకపోవడంతో ఒకే గదిలో మూడు, నాలుగు కుటుంబాలు కలిసి జీవించాల్సిన దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. నిరుపేద కుటుంబాల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ప్రత్యేకంగా స్థలాలను గుర్తించి అర్హులైన పేదలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయడంలో భాగంగా ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరారు. దీనిపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, వినతిపత్రాన్ని తన సహాయకునికి అందజేసి పరిశీలించి చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు.

# డ్రైనేజీ నీళ్లు ఇళ్లలోకి.. పట్టించుకోని అధికారులు





**లక్ష్మీదేవిపల్లి, ఆగష్టు 19 ప్రభాతవార్త:**
లక్ష్మీదేవిపల్లి మండలం హరియాతండ గ్రామపంచాయతీలో డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లావుడ్య బదియా ఇంటి సమీపంలో సుమారు రెండేళ్ల క్రితం నిర్మించిన డ్రైనేజీ కాలువ ప్రస్తుతం మురుగునీటి సమస్యకు కారణమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువకు ఇరువైపులా ఎత్తైన ప్రాంతాలు ఉండగా, మధ్యలో సరైన డౌన్‌ఫాల్, నీటి ప్రవాహ మార్గం ఏర్పాటు చేయకపోవడంతో మురుగునీరు ముందుకు వెళ్లకుండా ఇళ్ల వైపు చేరుతోందని గ్రామస్థులు చెబుతున్నారు. వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత అధ్వానంగా మారి మురుగునీరు ఇళ్లలోకి చేరుతోందని వాపోతున్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు శాశ్వత పరిష్కారం చూపలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రెండేళ్ల క్రితం నిర్మించిన కాలువకు ఇప్పటికీ సరైన నీటి ప్రవాహం ఎందుకు కల్పించలేదని ప్రశ్నిస్తున్నారు. నిర్మాణ సమయంలో సాంకేతికంగా పరిశీలించలేదా? ఇళ్లలోకి మురుగునీరు వస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు ఎందుకు స్పందించడం లేదని నిలదీస్తున్నారు. శాశ్వత పరిష్కారం చూపాలి స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్థానికులు పేర్కొన్నారు. హరియాతండ డ్రైనేజీ సమస్యపై అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, సాంకేతికంగా లోపాలను సరిదిద్ది శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్థులు కోరుతున్నారు.



# ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డుకు..

# రూ.17.72 కోట్ల నిధులు!

- ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డుకు రూ.17.72 కోట్ల నిధులు !!
- మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణానికి భారీగా నిధులు
- 31 అభివృద్ధి పనులకు పరిపాలనా అనుమతులు.. నిధులు విడుదల !!
- రోడ్లపై పండ్ల విక్రయాలతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారులకు త్వరలో ఊరట

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**
ఖమ్మం నగరం నడిబొడ్డులోని ఖానాపురం హవేలీ పరిధిలో నిర్మాణంలో ఉన్న పండ్ల మార్కెట్ యార్డుకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. గతంలో దీని నిర్మాణ పనులు సగంలోనే నిలిచిపోవడంతో పండ్ల వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ రోడ్లపైనే పండ్లను విక్రయించాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత !! జౌళి శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మంత్రి తుమ్మల కృషితో ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణం, అభివృద్ధి పనులకు రూ.17.72 కోట్ల భారీ నిధులు మంజూరయ్యాయి. ఖానాపురంలో పండ్ల వ్యాపారులకు ప్రత్యేకంగా మార్కెట్ యార్డును ఏర్పాటు చేయాలనే ఉద్దేశంతో గతంలో నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ, పనులు పూర్తికాకపోవడంతో మార్కెట్ యార్డు వినియోగంలోకి రాలేదు. దీంతో పండ్ల వ్యాపారులు రోడ్ల పక్కనే వ్యాపారాలు నిర్వహించాల్సి వస్తోంది. వాహనాల రాకపోకలు, వర్షాలు, ఎండలు, పారిశుద్ధ్య సమస్యలు తదితర కారణాలతో వ్యాపారులు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. పండ్ల వ్యాపారులకు శాశ్వతంగా, అన్ని మౌలిక వసతులతో కూడిన మార్కెట్ యార్డు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో మంత్రి తుమ్మల ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించారు. మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవ ఫలితంగా ఖానాపురం ఇంటిగ్రేటెడ్ ఫ్రూట్ మార్కెట్ యార్డు ఏర్పాటుకు, అభివృద్ధికి 2026 27 ఆర్థిక సంవత్సరంలో రూ.1,772 లక్షలు అంటే రూ.17.72 కోట్లకు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. మొత్తం 31 అభివృద్ధి పనులను చేపట్టేందుకు ఈ నిధులను వినియోగించనున్నారు. ఈ పండ్ల మార్కెట్ యార్డులో వ్యాపారులు, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాలను గణనీయంగా మెరుగుపరిచేలా అభివృద్ధి పనులను రూపొందించారు. ఇందులో రూ.1.02 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ బ్లాక్‌ఏ, మరో రూ.1.02 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ బ్లాక్‌బి నిర్మించనున్నారు. అదేవిధంగా రూ.1.53 కోట్ల చొప్పున కమర్షియల్, ట్రేడర్స్ షాపుల బ్లాక్‌ఏ, బ్లాక్‌బి నిర్మాణానికి నిధులు కేటాయించారు. ప్రస్తుతం ఉన్న చిన్న ఆర్చ్ రూఫ్ షెడ్లను ట్రేడర్స్ షాపులుగా మార్చేందుకు రూ.99 లక్షలు, కొత్త కవర్ షెడ్ నిర్మాణానికి రూ.2.22 కోట్లు కేటాయించారు. 60 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో ఎలక్ట్రానిక్ వెయింగ్ బ్రిడ్జి ఏర్పాటు కోసం రూ.26 లక్షలు, రైతుల విశ్రాంతి భవనం నిర్మాణానికి రూ.64 లక్షలు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి రూ.57 లక్షలు, 90 వేల లీటర్ల సామర్థ్యంతో ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ నిర్మాణానికి రూ.58 లక్షలు మంజూరయ్యాయి. పండ్ల మార్కెట్ యార్డు భద్రత, సౌకర్యాలు పెంచే చర్యల్లో భాగంగా చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.86 లక్షలు కేటాయించారు. యార్డు ప్రాంగణంలో సీసీ ఫ్లోరింగ్, రోడ్ల అభివృద్ధికి రూ. 3.11 కోట్లు కేటాయించడం ద్వారా మార్కెట్‌లో రాకపోకలు, సరుకు తరలింపు మరింత సులభతరం కానుంది. ఇప్పటికే ఉన్న బిగ్ ఆర్చ్ రూఫ్ షెడ్లలో ట్రేడర్ల షాపుల ఏర్పాటుకు రూ.2.49 కోట్ల నిధులు కేటాయించారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డులో టవర్ లైట్ల ఏర్పాటుకు, యార్డు విద్యుదీకరణకు కూడా నిధులు మంజూరు చేశారు. అలాగే షాపింగ్ కాంప్లెక్స్‌లు, కమర్షియల్ మరియు ట్రేడింగ్ షాపులు, చిన్న ఆర్చ్ రూఫ్ షెడ్లు, కవర్ షెడ్, బిగ్ ఆర్చ్ రూఫ్ షెడ్లలోని షాపులకు విడివిడిగా విద్యుదీకరణ పనులు చేపట్టనున్నారు. మొత్తం మార్కెట్ యార్డులోని వివిధ బ్లాకులు, షాపింగ్ కాంప్లెక్స్‌లకు విద్యుత్ సదుపాయం కల్పించడం ద్వారా మార్కెట్ కార్యకలాపాలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి రానున్నాయి.

### పండ్ల వ్యాపారులకు శాశ్వత పరిష్కారం

ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు పూర్తయితే ప్రస్తుతం రోడ్లపై పండ్ల విక్రయాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు శాశ్వత పరిష్కారం లభించనుంది. వ్యాపారులు ఒకే చోట సౌకర్యవంతంగా తమ కార్యకలాపాలు నిర్వహించుకోవడంతో పాటు, కొనుగోలు దారులకు కూడా మెరుగైన వాతావరణం ఏర్పడుతుంది. మార్కెట్ యార్డులో షాపులు, కవర్ షెడ్లు, సీసీ ఫ్లోరింగ్, విద్యుత్, తాగునీరు, మరుగుదొడ్లు, వెయింగ్ బ్రిడ్జి వంటి సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పండ్ల వ్యాపారాలకు మరింత అనుకూల పరిస్థితులు ఏర్పడనున్నాయి. సగంలో నిలిచి పోయిన పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణాన్ని పూర్తి చేసి, వ్యాపారులకు అందుబాటులోకి తీసుకురావడానికి మంత్రి తుమ్మల చేసిన ప్రత్యేక కృషికి ఖానాపురం ప్రాంత పండ్ల వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు. తమ సమస్యను గుర్తించి ప్రభుత్వం ద్వారా రూ.17.72 కోట్ల నిధులు మంజూరు చేయించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు పూర్తయితే ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న రోడ్లపై వ్యాపారాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వ్యాపారులు పేర్కొన్నారు. పండ్ల వ్యాపారులకు మెరుగైన వసతులు కల్పించి, వారి వ్యాపార కార్యకలాపాలకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తుమ్మల తెలిపారు. ఖానాపురం పండ్ల మార్కెట్ యార్డు నిర్మాణాన్ని పూర్తి చేసి త్వరితగతిన వినియోగంలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



# రాష్ట్ర వ్యాప్తంగా సోలార్ వెలుగులు అందిస్తాం

## ప్రతీ మోడల్ విలేజ్ కు రూ.100 కోట్లు ఖర్చు



**నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక భారమైన సోలార్ వెలుగులు రాష్ట్ర వ్యాప్తంగా అందించేందుకు కృషి చేస్తానని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. బుధవారం చెరువుమాదారం గ్రామం నందు సోలార్ ప్లాంట్స్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఉచిత కరెంట్ అంటేనే కాంగ్రెస్ అని ఆయన చెప్పారు. ఆనాడు దివంగత సీఎం డాక్టర్ వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఉచిత కరెంట్ ను అందించారని, నేడు ఇందిరమ్మ ప్రభుత్వం ఉచిత విద్యుత్ ను అందిస్తుందన్నారు. ఫ్రీ కరెంట్ కాంగ్రెస్ పేటేంట్ అన్నారు. ప్రస్తుతం ప్రతీ నియోజకవర్గం కు ఒక గ్రామంను మోడల్ విలేజ్ గా తీసుకుని గృహ, వ్యవసాయ కనెక్షన్ లకు ఉచితంగా సోలార్ వెలుగులు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతీ గ్రామం కు దాదాపు రూ.100 కోట్ల వరకు ఖర్చు చేసి ఈ పథకం ను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. విద్యుత్ వాడుకోవటంతో పాటు అదనపు ఆదాయం కోసం గ్రిడ్ కు సరఫరా చేయవచ్చునని అన్నారు. ఎవరూ గిలిగింతలు పెట్టినా, పొర్లుదండాలు పెట్టినా, ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు లో వెనక్కి తగ్గేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్., విద్యుత్ ఎస్.ఈ. శ్రీనివాసచారీ, నేలకొండపల్లి వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, ఈవూరి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ లు అమర గాని యల్లయ్య, బోయిన వేణు, కట్టెకోల నాగార్జున, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగులకు అన్ని విధాలా అండగా ఉంటాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది
- దివ్యాంగులకు ఉచితంగా త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్ళ పంపిణీ చేసిన మంత్రి

**కూసుమంచి, ఆగస్టు 19 (ప్రభాతవార్త )**
దివ్యాంగుల సంక్షేమానికి, వారి ఆర్థిక, సామాజిక వికాసానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అర్హులైన దివ్యాంగులకు ప్రభుత్వం తరఫున వంద శాతం సబ్సిడీపై సమకూర్చిన త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్ళను బుధవారం కూసుమంచి క్యాంపు కార్యాలయం వద్ద పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, దివ్యాంగులు ఎవరిపైనా ఆధారపడకుండా, తమ స్వశక్తితో జీవించేందుకు అవసరమైన సహాయ ఉపకరణాలను ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. రవాణా సౌకర్యం సులభతరం కావడానికి ఈ ట్రై మోటార్ సైకిళ్లు ఎంతో తోడ్పడతాయని అన్నారు. దివ్యాంగత్వాన్ని వైకల్యంగా భావించకుండా, బలమైన ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. సరైన పట్టుదల ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ లేదని, దివ్యాంగులు సమాజంలో స్వయం సమృద్ధి సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఆకాంక్షి ంచారు. రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి దివ్యాంగునికి ప్రభుత్వ పథకాలు, పింఛన్లు, ఇతర సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, దివ్యాంగ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళోసారి... మారెళ్ళపాడు పర్యటన





## పినపాక ఎమ్మెల్యే పాయం ఆకస్మిక తనిఖీ

- రేయింపగలు పనులు జరగాలి
- నెలాఖరులోగా పనులు పూర్తవ్వాలి
- అధికారుల అలసత్వం సహించేది లేదు
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**అశ్వాపురం, ప్రభాతవార్త, ఆగస్టు19:**
ఆగస్టు 15న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు నిర్మాణంలో భాగమైన మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకాన్ని సందర్శించి ఆగస్టు నెలాఖరులోపు పనులు మొత్తం పూర్తి కావాలని ఆదేశించిన తరుణంలో నిర్మాణ పనుల్లో వేగం పుంజుకుంది. దీనికి తోడు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు వరుస పర్యటనలతో అధికారులను గుత్తేదారులను నిర్మాణం పూర్తి చేయటం కోసం పరుగులు పెట్టిస్తున్నారు. ఆగస్టు 17 న అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీ చేపట్టి రేయింపగలు తేడా లేకుండా పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. మళ్లీ బుధవారం సాయంత్రం పనుల్లో పురోగతిని మారెళ్ళ పాడు నిర్మాణ పనుల వద్దకు విచ్చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారెళ్ళ పాడు ప్రాజెక్టు నిర్మాణ పనులను అనుక్షణం ఫాలో చేస్తానని, నిర్మాణ పనుల విషయంలో ఏమాత్రం అలసత్వం వహించొద్దని, పనులు పూర్తయ్యే వరకు నిద్రపోనని, అధికారులను కూడా నిద్రపోనియనని అన్నారు. డిఈ శ్రీనివాస్ ను ఏ ఏ అధికారులు ఇక్కడ ఉన్నారు, ఎంతమంది కార్మికులు ఇప్పుడు పనిచేస్తున్నారు, నాణ్యతను ఎవరు గమనిస్తున్నారు, తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వెల్డింగ్ వర్క్ ఎలక్ట్రికల్ వర్క్ సివిల్ వర్క్ లను పరిశీలించారు. కొత్తగా వచ్చిన కంట్రోల్ ప్యానెల్ బోర్డును పరిశీలించారు. ఎల్ నినో ప్రభావంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఎట్టి పరిస్థితుల్లో పనులు ఆగవద్దని, మోటార్ల పనితీరును కూడా పరిశీలించాలని డిఈ ని ఆదేశించారు. రైతుల కంటే మనమేమి ఎక్కువ కాదు, వారి సమస్యలు పరిష్కరించడానికి మనం ఉన్నాం, ఎట్టి పరిస్థితుల్లో ఇక్కడే ఉండి పనులను పరిశీలించాలని అందుబాటులో లేని అధికారులను చరవాణిలో ఆదేశించారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని, ఎక్కడ కూడా రాజీ పడేది ఉండదని ఈ నెలాఖరిలోగా పనులు మొత్తం పూర్తి కావాలని, అలసత్వం వహిస్తే సహించేది లేదని, గుత్తేదారును, అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్, గాదె కేశవరెడ్డి, గొల్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు

# లక్ష్యయాల సాధనకు సమన్వయంతో పనిచేయాలి

### సింగరేణి సంస్థ డైరెక్టర్ (పిపి) కొప్పుల వెంకటేశ్వర్లు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19:**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, గని అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన బుధవారం ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో కలసి ఆయన పీకేఓసీ4, ఎంఎన్‌జీఓసీ, పీకేఓసీ2 గనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పీకేఓసీ2 సంప్‌లో నిల్వ ఉన్న 290 కోట్ల గ్యాలన్ల నీటిని తోడేసేందుకు పంపులను హైర్ చేసుకోవాలని, ఎంఎన్‌జీఓసీ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. కన్వేయర్ బెల్ట్, డస్ట్ సప్రెషన్ సిస్టమ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.అనంతరం జీఎం కార్యాలయంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మణుగూరు



ఏరియాలో రోజుకు 40,000 టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా స్థాయికి చేరుకోవాలని అన్నారు . బొగ్గులో మట్టి, రాళ్ల కలవకుండా నాణ్యత ప్రమాణాలు పాటించాలని, రక్షణ చర్యల్లో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలి

### మణుగూరులో గ్రామపంచాయతీ కార్మికుల రిలే నిరాహార దీక్ష లు

**మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు 19**

:మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు సత్రపల్లి సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను సీఐటీయూ మండల కన్వీనర్ కొడిశాల రాములు ప్రారంభించారు.

**ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..**

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం గ్రీన్ ఛానల్ ద్వారానే కార్మికుల అకౌంట్లలోకి నేరుగా వేతనాలు జమ చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుతూ, అంటువ్యాధులు వ్యాపించకుండా ప్రజల ఆరోగ్యం కాపాడుతున్న పంచాయతీ కార్మికుల సమస్యలను కాంగ్రెస్



ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమని ఆరోపించారు. అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి, కనీస వేతనం రూ. 26,000 అమలు చేస్తామని హామీ ఇచ్చి ఏళ్ల గడుస్తున్నా పరిష్కరించకపోవడం సరైంది కాదన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పిట్టల నాగమణి, రైతు సంఘం మండల అధ్యక్షుడు సంకినేని వెంకటరావు, నాయకులు సదానందం, రంగా, దొడ్డి శంకరయ్యతో పాటు 14 గ్రామపంచాయతీల కార్మికులు పాల్గొన్నారు.

# నందిబంధాల కాలువను పునరుద్ధరించాలి.

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 19:**

తుమ్మలచెరువు నుంచి అశ్వాపురం నందిబంధాల వరకు గతంలో నిర్మించిన పాత కాలువను పునరుద్ధరించాలని గొల్లగూడెం,సర్వాయిపాడు బంజర,అశ్వాపురం ప్రాంతాల రైతులు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో గొల్లగూడెం గ్రామపంచాయతీ పరిధిలో కాలువ కింద ఉన్న రైతులందరూ సమావేశమై కాలువ పునరుద్ధరణపై చర్చించారు.కాలువను పూర్తిస్థాయిలో పునరుద్ధరించి,తుమ్మల చెరువుకు చేరే గోదావరి జలాల తరలింపు ద్వారా సాగునీటి సౌకర్యం కల్పించాలని సమావేశంలో రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు.ప్రస్తుతం మారేళ్లపాడు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో తుమ్మలచెరువుకు మహర్దశ పట్టనున్న నేపథ్యంలో,అదే సమయంలో పాత కాలువకు పునర్వైభవం తీసుకొస్తే వందలాది ఎకరాల సాగుభూములకు నీటి సౌకర్యం అందుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.1973 నుంచి 1978 మధ్యకాలంలో అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు, వ్యవసాయ శాఖ మంత్రి శీలం సిద్ధారెడ్డి హయాంలో ఈ కాలువ నిర్మాణం జరిగినట్లు స్థానిక రైతులు గుర్తుచేస్తున్నారు.ఈ కాలువ కింద సర్వాయి పాడు బంజరకు చెందిన గిరిజన రైతుల సాగుభూములతో పాటు గొల్లగూడెం,అశ్వాపురం గ్రామాలకు చెందిన రైతుల భూములు కూడా



ఉన్నాయని,కాల క్రమేణా కాలువ పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో సాగునీటి ప్రవాహం నిలిచిపోయిందని రైతులు తెలిపారు.కాలువలో పూడిక,మట్టి పేరుకుపోవడంతో పాటు కాలువ మార్గం కూడా పలుచోట్ల దెబ్బతిన్నదని పేర్కొన్నారు.కాలువ ను పునరుద్ధరించి,పూడిక మట్టి తొలగించి,ఎల్‌నినో ప్రభావంతో ఎండిపోయిన రైతు ఆశలకు మళ్లీ జీవం పోయాలని, తుమ్మలచెరువుకు నీరు వచ్చే సమయంలో ఈ పాత కాలువకు కూడా పునర్వైభవం తీసుకొస్తే వందలాది ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని,సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే అవకాశం ఉంటుందని,వర్షాలపై ఆధారపడకుండా రెండు పంటలు సాగు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని,ప్రభుత్వం,సంబంధిత అధికారులు కాలువను పరిశీలించి సర్వే నిర్వహించడంతో పాటు పూడికతీత,మరమ్మతులు, అవసరమైన చోట్ల కాలువ నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

# ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో నిలిచిన వైద్య సేవలు

### వైద్యులు,సిబ్బంది లేక ప్రజలకు ఇబ్బందులు గ్రామ పంచాయతీ కి పిర్యాదు చేసిన ప్రజలు ఆసుపత్రిని పరిశీలించిన సర్పంచ్ బానోత్ సదర్ లాల్

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 19:**

అశ్వాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ఆయుర్వేదిక్ ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో వైద్య సేవలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ సమస్య పై అశ్వాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ కు పిర్యాదు చేశారు.ఈ మేరకు సర్పంచ్ సర్పంచ్ బానోత్ సదర్ లాల్ బుధవారం ఆసుపత్రిని పరిశీలించగా డాక్టర్ ఫార్మసిస్ట్ తదితర సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో ఆసుపత్రి సేవలు సక్రమంగా కొనసాగడం లేదని గుర్తించారు.గతంలో విధులు నిర్వహించిన డాక్టర్, ఫార్మసిస్టులు బదిలీపై వెళ్లిపోయినప్పటికీ,వారి స్థానంలో ఇప్పటివరకు కొత్త సిబ్బందిని నియమించలేదని,గత మూడు నెలలుగా వైద్యులు లేకపోవడంతో ఆయుర్వేద వైద్యం కోసం వచ్చే ప్రజలకు మందులు సక్రమంగా అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు సర్పంచ్ కు తెలపడంతో ఈ విషయమై ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆయుర్వేదిక్ ఆసుపత్రికి డాక్టర్‌తో పాటు అవసరమైన సిబ్బందిని నియమించి,ఆసుపత్రి సేవలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని ఉన్నత అధికారులకు తెలియచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యాకూబ్, ఉపసర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.






# కళ్యాణలక్ష్మి షాదిముబారక్ పథకాలను కొనసాగించాలి.

### పెండింగ్ లో ఉన్న చెక్కులు లబ్ధిదారులకు అందజేయాలి

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు19:**



కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలలను యథావిధిగా కొనసాగించాలని బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ పేర్కొన్నారు.ఈ మేరకు బుధవారం అశ్వాపురం మండల తాహసీల్దార్ సూర్య ప్రకాష్ కు పెండింగ్ లో ఉన్న కళ్యాణ లక్ష్మి,షాదీముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేయాలని వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా గద్దల రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా కళ్యాణలక్ష్మి,షాదీముబారక్ పథకాలు తీసుకొచ్చారని కొనియాడారు.ఎంతోమంది నిరుపేదలు తద్వారా లబ్ధి పొంది ఆడపిల్లల పెళ్లి చేయాలి అంటే కెసిఆర్ ప్రభుత్వం అందించిన కళ్యాణ లక్ష్మి తో ఎటువంటి చింత లేకుండా,ఒక ధైర్యంతో కళ్యాణి లక్ష్మి పథకం భరోసాతో తమ ఇంట శుభకార్యాలను జరుపుకున్నారని,కానీ కెసిఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామంటూ ప్రగల్భాలు పలుకుతూ ఈ ప్రభుత్వం పేదింటి ఆడపిల్లలకు అందించే కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాన్ని రద్దు చేసే ప్రయత్నం చేయటం అత్యంత పాశవికమన్నారు.కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, పథకాల ద్వారా కేసీఆర్ కు మంచి పేరు వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాలను తొలగించాలని ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఈ పథకాలను యథావిధిగా కొనసాగించాలని,పెండింగ్ లో ఉన్న చెక్కులను కూడా లబ్ధిదారులకు తక్షణమే అందజేయాలని సూచించారు.పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన పథకాలను ఏది ఆపిన ఊరుకోబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం యువజన అధ్యక్షుడు రంజిత్ కుమార్, అశ్వాపురం ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చల్లా రాజేష్,బిఆర్ఎస్ మండల యువజన ఉపాధ్యక్షుడు రాసాల రమేష్,గొల్లగూడెం సర్పంచ్ కొండ్రు సమ్మయ్య,బీసీ సెల్ అధ్యక్షులు అరసవెల్లి పవన్ యువజన నాయకులు మంగళగిరి రామకృష్ణ,జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, ఆగస్టు 19:**




ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వాపురం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. యూనియన్ అధ్యక్షుడు లూయిస్ ఫిలోమన్ జాతీయ జెండాను ఆవిష్కరించి,అనంతరం కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఫిలోమన్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగానికి డాగురే చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన కృషి ఫలితంగా ఎంతోమంది ఫోటోగ్రాఫర్లు ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షుడు తోట అశోక్ కుమార్,ట్రెజరర్ రమేష్‌తో పాటు పలువురు ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు రద్దు చేస్తే ప్రతిఘటన తప్పదు

**బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో**

**తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 19)

గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను మరింత మెరుగ్గా ఇస్తామని అమలుచేయలేని వాగ్దానాలు ఇచ్చి ప్రజల ఓట్లతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ఖచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బి ఆర్ ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బుధవారం ధర్నా చేశారు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ భరణి బాబుకి అందచేశారు ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ నాయకుడు మానే రామక్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు 420 హామీలతో ప్రజల్ని మభ్యపెట్టి గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత



పేదల సంక్షేమాన్ని గాలికి వదిలి వేయడమే కాక గత ప్రభుత్వ పథకాలను ఒక్కొక్కటిగా రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు రైతుబీమా ప్రీమియం కట్టకుండా రైతు బీమాకు మంగళం పలకనుందని మరోవక్క ఆడబిడ్డ వివాహానికి అండగా నిలిచేందుకు కెసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుచేసిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలను తులం బంగారం పెంచి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ఆదేశాలు పేరుతో రద్దుచేయడానికి సిద్ధమైందని విమర్శించారు గత ప్రభుత్వ పథకాలను ఇచ్చిన వాగ్దానాలు ప్రకారంగా ఖచ్చితంగా అమలు చేయాలని లేకుంటే ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని ప్రజల అభివృద్ధి సంక్షేమాన్ని విస్మరిస్తే కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ఖాయమన్నారు ఏజెన్సీ లో తాలిపేరు ప్రాజెక్ట్ కాలువలను మరమ్మత్తులు చేపట్టకుండా వ్యవసాయాన్ని కూడా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ కణితి రాముడు కో కన్వీనర్ జాని పాషా మాజీ ఎంపీపీ రేసు లక్ష్మి మోతుకూరి రజిని కొత్తూరు సీతారామారావు అపకా వీరాజు తునికి కామేశ్వరరావు బొల్లి వెంకట్రావు కాల్వ పూర్ణయ్య దామెర్ల శ్రీనివాస్ రావు ప్రజాప్రతినిధులు వాగే ఖాదర్ బాబు గుండి రవి మడకం జోగయ్య నాయకులు తంతరపల్లి వెంకటేశ్వరరావు గోసంగి కిరణ్ లంక శివ తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## గంజాయి పట్టివేత

**9.520 కిలోల గంజాయి పట్టుకున్న టేకులపల్లి పోలీసులు**

టేకులపల్లి, ప్రభాతవార్త:



టేకులపల్లి మండలం లో నిషేధిత గంజాయి పట్టుకున్న టేకులపల్లి పోలీసులు డి.ఎస్.పి వెంకన్న బాబు తెలిపిన వివరాలు ప్రకారం ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు టేకులపల్లి ఎస్సై కే తిరుపతి తన సిబ్బందితో కలిసి సుమారు నాలుగు గంటల సమయంలో వెంకటియ్య తండా సమీపంలో వాహన తనిఖీలు చేపట్టగా స్కూటీపై అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తిని తనిఖీ చేయగా గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు దొరికిన గంజాయి విలువ సుమారు 4.76 లక్షల ఉంటుందని అంచనా గంజాయి రవాణా ఉపయోగించిన స్కూటీ ఒడి 30 జె 8039 తో పాటు ఒక మొబైల్ స్వాధీనం చేసుకున్నారు ఈ కేసులో ఏ1 నిందితుడు తపాన్ మండల్ అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు తెలిపారు ఈ దాడిలో ఎస్సై కే తిరుపతి తో పాటు కానిస్టేబుల్ లు బి సురేష్ టి చక్రధర్ రాజు బి భాస్కర్ ఎం ప్రవీణ్ బి అనంత రాములు గంజాయి పట్టివేతలో మెరుగైన ప్రదర్శన కనబరిచారు వారిని డిఎస్పీలు చేతుల మీదుగా ప్రోత్సాహక రివార్డులు అందజేశారు టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ నిందితులను హాజరు పరిచి గంజాయి వినియోగించే వారిని అలవాటు ఉన్న వారిని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు .

## ఆదివాసి ఎమ్మెల్యేలు ఇకనైనా నోరు విప్పండి

**గొండ్వాన సంక్షేమ పరిషత్**

**రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ**

దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 19)




భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో గొండ్వానా సంక్షేమ పరిషత్ చేపట్టిన చర్ల టు భద్రాచలం పాదయాత్ర మూడవరోజు దుమ్ముగూడెం మండలం నడికుడి నుండి ప్రారంభమైంది రేగుబల్లి సీతారాంపురం నర్సాపురం కన్నాయిగూడెం సీతంపేట చింతలగూడెం చెన్నంపేట వరకు పాదయాత్ర కొనసాగుతుందని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ తెలిపారుఈ పాదయాత్ర ను చూసైనా ఆదివాసి ఎమ్మెల్యేలు అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరపాలని ఆయన డిమాండ్ చేశారు 20 తేదీన భద్రాచలం పాదయాత్ర చేరుకొని ఐటీడీఏ వరకు కొనసాగుతుందని ఈ పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజలు మేధావులు ఉద్యోగస్తులు ప్రజాసంఘాలు పూర్తి మద్దతు తెలుపుతూ సంఘీభావం తెలపాలని విజ్ఞప్తి చేశారు ఈ పాదయాత్రలో ఉభయ రాష్ట్రాల కన్వీనర్ సొందే వీరయ్య ధీరబోయిన శేఖర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొంది లీలా ప్రసాద్ పాయం సన్యాసి సున్నం సుబ్బయ్య కారం సుధ కారం సాయమ్మ పోడియం రామక్క తదితరులు పాల్గొన్నారు

## సిరిపురం మేజర్ కు పనులు పూర్తి చేసి సాగునీరు అందించండి

**డి ఈ ఈ వినతి పత్రం అందజేసిన ప్రజాప్రతినిధులు**

తల్లాడ ఆగస్టు 19 :ప్రభాతవార్త



సిరిపురం మేజర్ పనులు పూర్తి చేసి పంటలకు సాగునీరు అందించాలని బుధవారం పలువురు సర్పంచులు కాంగ్రెస్ నాయకులు ఇరిగేషన్ డి ఈ కి తల్లాడ ఎంపీడీవోకి వినతి పత్రాలు అందజేశారు ఈ సందర్భంగా సర్పంచులు పోట్రు స్వప్న ఎన్నిక కృష్ణవేణి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొండేటి వీరారెడ్డి మాట్లాడుతూ వందల ఎకరాల్లో పంటలు వేశారని అధికారులు త్వరితగతిన పనులు పూర్తి చేసి నిరంధించి పంటలు కాపాడాలని కోరారు ఎల్ నీ ఓ ప్రభావం వల్ల రైతుల పరిస్థితి దయనీయంగా మారిందని ఆరోపించారు. తాళ్ల జోసెఫ్ తెల గారు సర్పంచ్ భూక్య కాశోజి మోదుగు తిరుమల్ రావు పైడిపల్లి జగన్ మారెళ్ల మల్లికార్జునరావు పోటు శరత్ నున్న శీను తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ ఎస్ ఆధ్వర్యంలో దర్నా

**కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రైత భీమాను**

**కొనసాగించాలి**

**బిఆర్ ఎస్ డివిజన్ ఇంచార్జి రావులపల్లి రాం ప్రసాద్**

చర్ల, ఆగస్టు 19, ( ప్రభాతవార్త )



కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ రైతుభీమా పథకాలను తీసేయాలని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలను నిరసిస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ పిలుపు మేరకు బిఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రావులపల్లి రాంప్రసాద్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద మహా ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాసరావు కు వినతిపత్రం అందజేసారు.ఈ సందర్భంగా రాంప్రసాద్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ పేద ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్న రైతు బీమా ఈ పథకాలను నిరంతరం కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు వెంటనే చెక్కులు అందించాలని పేదల సంక్షేమ పథకాలను కొనసాగించాలి ఆడబిడ్డలకు అండగా బిఆర్ ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు. మండల కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్ మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు తోటపల్లి మాధవరావు పెద్ద బుజ్జి గొర్ల రాజబాబుజోగిరాజు నాతాని రాము దినసరపు భాస్కర్ రెడ్డి పంజా రాజు కాకి అనిల్ గోరింట్ల వెంకటేశ్వరరావు కొంబత్తిని రాము బొజ్జ సాయి ప్రణయ్ (బాచి) అంబోజి సతీష్ కుప్పాల నిరంజన్ కుప్పాల సౌజన్య బేతంచర్ల నర్సవేణి ఉప్పరిగూడెం సర్పంచ్ సోయం నాగలక్ష్మి పెద్ద మిడిసిలేరు సర్పంచ్ బెండ బోయిన సుహాసిని కుదునూరు సర్పంచ్ కుంజా కమల కట్టం కన్నారావు కారం కన్నారావు సాదిక్ తెల్లం లక్ష్మి నారాయణ సింగ సంతోష్ పాసిగంటి సంతోష్ సంతపూరి సతీష్ సృజన్ కుక్కడపు సాయి మామిడి రాజు తడికల చంద్రశేఖర్ కొంగూరి సోమరాజు బట్ట కొమరయ్య గుమ్మల నరేంద్ర మరియు పార్టీ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మండలంలో అభివృద్ధి కార్యక్రమాలపై స్పెషల్ ఆఫీసర్ సమీక్ష

తల్లాడ ఆగస్టు 19 :ప్రభాతవార్త

తల్లాడ మండలంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై మండల ప్రత్యేక అధికారి మల్లేశం బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు గ్రామపంచాయతీ సర్పంచులు కార్యదర్శులు హాజరయ్యారు గ్రామపంచాయతీ సర్పంచులు ఎన్నికయ్యాక తొలిసారిగా మండల ప్రత్యేక అధికారి సమావేశం నిర్వహించారు మండలం లో జరుగుతున్న అభివృద్ధి పనులపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మత్స్యశాఖ ఏడి అయినా మల్లేశం ను ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు తాసిల్దార్ కరుణాకర్ రెడ్డి సన్మానించి జ్ఞాపిక అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఆర్ హరికృష్ణ తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మండల వైద్యాధికారి డాక్టర్ కె ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

దుమ్ముగూడెం ప్రభాతవార్త :(ఆగస్టు 19)



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి ముత్యాలమ్మ తల్లి ఆలయ సమీపంలో దుమ్ముగూడెం మండలం ఫోటో వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు సీనియర్ ఫోటోగ్రాఫర్ పుట్టా శ్రీరామ్మూర్తి తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ జెండా ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది కేవలం ఫోటో తీయడం మాత్రమే కాదు మన జీవితంలోని మధుర క్షణాలు సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించే ఒక గొప్ప కళ ఒక మంచి ఫోటో ఒక సంఘటనను మన కళ్లముందు నిలబెడుతుందనీ నేటి డిజిటల్ యుగంలో ఫోటోగ్రఫీ రంగంలో అనేక మార్పులు వస్తున్నాయనీ అయినా సృజనాత్మకత ఒర్పు, నైపుణ్యం ఎప్పటికీ ముఖ్యమే అని ఆయన అన్నారు ఫోటోగ్రాఫర్లు వీడియోగ్రాఫర్లు ఐక్యంగా ఉండాలని ఆయన అన్నారు ప్రతి ఒక్కరికి గౌరవం భద్రత గుర్తింపు లభించేలా సంఘం కృషి చేయాలి అని అన్నారు అదే విధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 10రూ,100రూ ల కుటుంబ భరోసా పథకాన్ని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు అనంతరం సంఘం బలోపేతం కోసం ప్రతిజ్ఞతో పాటు పలు తీర్మానాలు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీ పూదోట విజయ్ మండల అధ్యక్షుడు మహేంద్రనాద్ కార్యదర్శి రవి కోశాధికారి రవివర్మ ఫోటోగ్రాఫర్లు పిలక నాగేశ్వరరావు కణితి రాజు పవన్ భరత్ చినబాబు శ్రీను గంగరాజు శ్రీరామ్ చిట్టిబాబు సూర్యారావు రమేష్ సాయి ముర్రం రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలపై దృష్టిసారించాలి:ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

యువత విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలను కూడా అందిపుచ్చుకోవాలని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని రామన్నగూడెంలో ఏర్పాటు చేసిన టైలరింగ్ శిక్షణ కార్యక్రమంను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత తమలోని ప్రతిభను గుర్తించి, అందుబాటులో ఉన్న శిక్షణ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని



సూచించారు. ఉద్యోగాల కోసం ఎదురు చూడటం కంటే ఒక నైపుణ్యాన్ని నేర్చుకుని స్వయం ఉపాధి పొందే దిశగా యువత ముందుకు సాగాలని ఎమ్మెల్యే ఆకాంక్షి ఒచారు. టైలరింగ్ వంటి వృత్తి ఆధారిత శిక్షణలు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని యువతకు భవిష్యత్తులో ఆదాయ మార్గాలను ఏర్పరచుకోవడానికి దోహదపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ, శిక్షణ సంస్థలు అందిస్తున్న అవకాశాలను యువత పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలని కోరారు.




## రైతులకు అండగా 'జీవా' రూరల్ ప్రాసెసింగ్ అండ్ లెర్నింగ్ హబ్

**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**



మండలంలోని మల్లాయిగూడెం పంచాయతీ పండువారి గూడెం గ్రామంలో రైతుల ప్రయోజనార్థం ఏర్పాటు చేసిన 'జీవా రూరల్ ప్రాసెసింగ్ అండ్ లెర్నింగ్ హబ'ను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ బుధవారం ప్రారంభించారు. కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పాటు ప్రకృతి వ్యవసాయ విధానాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వ్యవసాయంలో ఉత్పత్తి పెంచడమే కాకుండా పండించిన పంటలకు అదనపు విలువ కల్పించడం ద్వారా రైతుల ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం, పంటల ప్రాసెసింగ్, విలువ జోడింపు వంటి అంశాల్లో ఇలాంటి కేంద్రాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉంటుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారు. రైతుల ఆదాయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను పెంపొందించడంలో కూడా ఈ కేంద్రం కీలకంగా మారనుందన్నారు. నిర్వాహకులు, రైతులు పాల్గొన్నారు.

## సుధాపల్లిలో 108 హనుమాన్ చాలీసా పారాయణం!

**దమ్మపేట, ఆగస్టు 19 ప్రభాతవార్త:**



దమ్మపేట మండల పరిధిలోని సుధాపల్లి గ్రామంలో హనుమాన్ చాలీసా రచయిత శ్రీ తులసీదాస్ జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. 'ద్వితీయ కోటి చాలీసా' కార్యక్రమంలో భాగంగా సనాతన ధర్మ వారధి రామదండు సుధాపల్లి ఆంజనేయ స్వామి గుడి కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో 60 మంది భక్తులు ఏకమై 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం జరిపించారు. భక్తుల రామనామ జపాలు, చాలీసా పారాయణాలతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో మారుమోగింది. తులసీదాస్ అందించిన హనుమాన్ చాలీసా పారాయణం సకల జనులకు శ్రేయస్కరమని, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నిర్వహకులు తెలిపారు. ఈ పారాయణ మహోత్సవంలో సనాతన ధర్మ వారధి రామదండు ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఛాయాచిత్ర కళను గౌరవించాలి

**దమ్మపేట రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త :**

ఛాయాచిత్ర కళను ఫోటోగ్రాఫర్స్ అందరూ గౌరవించాలని సీనియర్ ఫోటోగ్రాఫర్ ఛాయా ఫోటో స్టూడియో పసుపులేటి కృష్ణారావు అన్నారు. బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఫోటోగ్రాఫర్ సభ్యులతో కలిసి ఆయన స్టూడియోలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఫోటోగ్రాఫర్ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 19 జరుపుకుంటారని, ఫోటోగ్రఫీ కలను గౌరవిస్తూ, మంచి జ్ఞాపకాలను, భావాలను చిత్రాల ద్వారా బంధించి వారి జ్ఞాపకాలను పదిలంగా ఉంచే ఫోటోగ్రాఫర్ల సేవలను అభినందించారు. చారిత్రక సంఘటన, జ్ఞాపకార్థం ఈ వేడుకలు నిర్వహిస్తారని తెలిపారు. కాలానికి అద్దంలా నిలిచే మధుర జ్ఞాపకాలను భద్రపరచడంలో ఛాయాచిత్ర రంగం చాలా గొప్పదని కొనియాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు నల్లగట్ల సత్యంబాబు, ఎస్.కె.రహీం, కట్టం రామకృష్ణ, గట్ల శ్రీనివాసరావు, దాసరోజు రామారావు, దాసరోజు హరీష్, కీసర వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



## రేగాపై కేసు కొట్టివేయడం పట్ల బిఆరఎస్ సంబురాలు

**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 19 ప్రభాతవార్త:**



బిఆరఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావుపై నమోదైన తప్పుడు కేసును హైకోర్టు కొట్టివేయడంపై స్థానిక బిఆరఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి మిఠాయిలు తినిపించుకొని సంబరాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగున ప్రశిస్తున్న కారణంగానే రేగపై తప్పుడు కేసులు పెట్టించి వారి ప్రతిష్టను తీసే విధంగా కాంగ్రెస్ నాయకులు చేసినప్పటికీ హైకోర్టు తీర్పుతో నేడు రేగ కాంతారావు కడిగిన ముత్యంగా వస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, యుఎస్ ప్రకాష్ రావు, రాజశేఖర్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు తీర్పుతో నిజం గెలిచింది

### బీఆర్ఎస్ శ్రేణుల్లో హర్షాతిరేకాలు

### రేగా కాంతారావుపై నమోదైన కేసు కొట్టివేత

### బీఆర్ఎస్ నాయకుడు కే.వి. రమణ

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుపై నమోదైన కేసుకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పుపై బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. కేసును కొట్టివేయాలని కోరుతూ దాఖలైన క్వాష్ పిటిషన్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం న్యాయస్థానం రేగా కాంతారావుపై నమోదైన కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చిందని హైకోర్టు న్యాయవాది ఎం. సాంబశివరావు మీడియాకు వెల్లడించినట్లు బీఆర్ఎస్ నాయకుడు కే.వి. రమణ తెలిపారు.కోర్టు తీర్పుతో నిజం గెలిచింది. మా నాయకుడిపై నమోదైన కేసు కొట్టివేయడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించింది అన్నారు. రేగా కాంతారావుపై అసత్య ఆరోపణలు, అక్రమ కేసులు బనాయించి రాజకీయంగా ఇబ్బందులకు గురిచేసేందుకు కొందరు ప్రయత్నించారని ఆరోపించారు. న్యాయస్థానం తీర్పుతో తమ నాయకుడిపై వచ్చిన ఆరోపణల విషయంలో స్పష్టత వచ్చిందని, ఇకపై రేగా కాంతారావు మరింత ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వస్తారని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం, పినపాక నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేశారని రమణ అన్నారు.

## తడి పొడి చెత్తకు బట్టలు ఏర్పాటు

**దమ్మపేట రూరల్ ఆగస్టు 19 ప్రభాత వార్త :**

తడి ,పొడి చెత్త సేకరణతో హానికర చెత్తను సైతం సేకరించాలని ఉద్దేశంతో ట్రాక్టర్లలో బుట్టలను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి, ఉప సర్పంచ్ పాలకమండలి కలిసి వారిశుద్ధ్య కార్మికులకు అందించారు. తడి చెత్త, ఆహార వ్యర్థాలు, కుళ్ళిన కూరగాయలు, పండ్ల తొక్కలు, పొడి చెత్త కాగితం, ప్లాస్టిక్, అట్ట ముక్కలు ఇనుము గాజు, వంటి వాటిపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంగోతు శ్రీనివాస్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, చిన్న శెట్టి నాగలక్ష్మి ్మ, పసుమర్తి కుసుమ, దారా రాము, బత్తుల సాయి, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష్మీ ్మనారాయణ, దాసరోజు సరిత, తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

### టిజిఈజెఏసి వైరా

*వైరా టౌన్ ఆగస్టు 19 (ప్రభాతవార్త)*



రెండవ పి ఆర్ సి ని వెంటనే అమలు చేయాలని 6 డి ఎ లను విడుదల చేయాలని సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ పునరుద్ధరించాలని జీవో25 నిసవరించాలని, తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని ఇవ్వాలని కొత్త ఈ హెచ్ ఎస్ ను సక్రమంగా అమలు చేయాలని, పెండింగ్ సమస్యలను అన్నింటినీ వెంటనే పరిష్కరించాలని, బుధవారం వైరా మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాల వైరా లో 3 కాంప్లెక్స్ ల ఉమ్మడి కాంప్లెక్స్ సమావేశం సందర్భంగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలియ జేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ. ఆగస్టు 27 న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాను ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహదినం సందర్భంగా నిరసన తెలియజేయాలనిసెప్టెంబర్ 10న ఛలో హైద్రాబాద్ మహాధర్నా కు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి చావా శ్రీనివాసరావు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జి. మాధవరావు, డి .సత్యనారాయణ వివిధ సంఘాల బాధ్యులు వెలిశెట్టి నరసింహారావు ,పెనుగొండ ఉపేంద్రరావు, పొట్ట బత్తిని వెంకటేశ్వర్లు, చారుగుండ్ల కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచి చొరవతో విద్యుత్ సమస్య పరిష్కారం

### నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుసంవత్సరాల నిరీక్షణకు తెర

*కారేపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త.*

ఎన్నో సంవత్సరాలుగా విద్యుత్ సరఫరా లో తీవ్ర అంతరాయం కలుగుతున్న క్రమంలో ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడంతో గ్రామస్తులు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుండడంతో నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో గ్రామానికి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో పాటు రెండు సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గ్రహించిన సర్పంచ్ నునావత్ కిరణ్ చొరవతో ఎట్టకేలకు సమస్య పరిష్కారమైంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని గంగారం తండా గ్రామానికి విద్యుత్ సరఫరా జరిగే విద్యుత్ లైన్ యందు చుట్టూ చెట్ల కొమ్మలు అమ్ముకోవడం తో పాటు ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే గ్రామానికి సంబంధించి మరొక ట్రాన్స్ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా జరిగిన లో వోల్టేజ్ సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారు. గ్రామ సర్పంచ్ కిరణ్ నాయక్ విద్యుత్ అధికారులతో సంప్రదించి బుధవారం గతంలో ఉన్న విద్యుత్తు లైను చెట్లు కొమ్మలు విద్యుత్ సరఫరాకు అడ్డంగా లేకుండా చేయడంతో పాటు నూతన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో గ్రామానికి నిరాటంకంగా విద్యుత్ సరఫరా జరుగుతుంది. విద్యుత్ సమస్యను పరిష్కరించిన సర్పంచ్ పాలకవర్గానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా.

### ఖమ్మం పార్లమెంటు మాజీ సభ్యులు నామా నాగేశ్వరరావు.

*ఏన్కూరు,ఆగస్టు 19, ప్రభాతవార్త:*

బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని..ఖమ్మం పార్లమెంటు మాజీ సభ్యులు..బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నామా నాగేశ్వరరావు అన్నారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని కమ్మవారి కళ్యాణ మండపాన్ని ఆయన సందర్శించా రు.అనంతరం ఏన్కూరు గ్రామానికి చెందిన దుగ్గిరాల



రమేష్..ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను నామా నాగేశ్వరరావు పరామర్శించి ధైర్యం ఉండాలని అన్నారు.అదే విధంగా ఏన్కూరు గ్రామానికి చెందిన మాదినే ని లెనిన్ ఇటీవల అనారోగ్యానికి గురికాగా ఆయనను నామా నాగేశ్వరరావు పరామర్శించారు.మండల పరిధిలోని తూతకలింగన్నపేట గ్రామానికి చెందిన కళ్యాణపు వెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.స్వర్గీయ క ళ్యాణపు వెంకటేశ్వర్లు చిత్రపటానికి నామా నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు.ఆయన కుటుం బ సభ్యులను పరామర్శించారు.అనంతరం మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామానికి చెందిన వాసిరెడ్డి వెంకటేశ్వ ర్లు రోడ్డు ప్రమాదానికి గురి కాగా ఆయనను నామా నాగేశ్వరరావు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ వైరా నియోజకవర్గ నాయకులు బానోతు మనీషా లక్షి ్మ,లాకావతు గిరిబాబు,తాళ్లూరి అప్పారావు,పొన్నం హరి కృ ష్ణ,జాస్తి జనార్ధన్,మాదినేని అశోక్,నామా వెంకయ్య,కోపేల శ్యామల,ఇండ్ల కృష్ణయ్య,పూర్ణకంటి నాగరాజు,జరా సాంబయ్య,ప్రవీణ్,భానోతు వెంకన్న,మల్లెంపాటి మాధవరావు,చీటి ముత్యం,బరపటి వెంకటనారాయణ,అమరనే ని వీరభద్రం,కాసిం, సుధాకర్,వేముల రమేష్,కొనకంచి వెంకటేశ్వర్లు,మాదినేని సాయి తదితరులు పాల్గొన్నారు.

## వైరాలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

*వైరా టౌన్ ఆగస్టు 19 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలో వైరా మండల ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బట్ట కృష్ణ ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి సభ్యులకు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఫోటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ జాక్ మాండే డాగ్యురే చిత్రపటానికి ఫోటోగ్రాఫర్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు బట్ట కృష్ణ మాట్లాడుతూ. మారుతున్న కాలానికి అనుగుణంగా ఫోటోగ్రాఫర్లు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని తమ నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఫోటోగ్రఫీ రంగంలో సాంకేతికత రోజురోజుకూ వేగంగా మారుతున్న నేపథ్యంలో ప్రతి ఫోటోగ్రాఫర్ ఆధునిక కెమెరాలు, డిజిటల్ టెక్నాలజీ, నూతన ఎడిటింగ్ విధానాలపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఫోటోగ్రాఫర్లకు సబ్సిడీపై రుణాలు అందించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని విజ్ఞప్తి చేశారు. ఫోటోగ్రఫీ రంగంపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని కోరారు. అనంతరం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైరా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఫోటోగ్రఫీ రంగం ప్రాధాన్యతను తెలియజేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీలో అసోసియేషన్ సభ్యులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు, వైరా మండలం ఫోటోగ్రాఫర్స్ గౌరవ అధ్యక్షులు ఏపూరి రాజారావు, వైరా మండలం ఫోటోగ్రాఫర్స్ కార్యదర్శి కాకాటి వినోద్ కుమార్, కోశాధికారి తెల్ల పుట్ట ప్రసన్నకుమార్ అసోసియేషన్ నాయకులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.






## వైరా మున్సిపాలిటీ సరిహద్దుల్లో స్వాగత బోర్డుల ఏర్పాటు

*వైరా టౌన్ ఆగస్టు 19 (ప్రభాతవార్త)*

వైరా మున్సిపాలిటీ చైర్పర్సన్ డా. కాపా చంద్రకళ అభ్యర్థన మేరకు, వైరా మున్సిపాలిటీకి నాలుగు వైపులా ఉన్న ప్రధాన సరిహద్దుల వద్ద




స్వాగత బోర్డులను ఏర్పాటు చేయడానికి జి వి మాల్ యాజమాన్యం సహకారం అందించింది. వైరా పట్టణానికి అందాన్ని, ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చే ఈ స్వాగత బోర్డుల ఏర్పాటుకు సహకరించిన జిబి మాల్ యాజమాన్యానికి వైరా మున్సిపాలిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు. ఇలాంటి సామాజిక బాధ్యతతో కూడిన కార్యక్రమాలకు సహకరిస్తున్న జీవి మాల్ యాజమాన్యాన్ని అభినందించారు.

## కామేపల్లి లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

### విశిష్ట సేవలు అందించిన సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానం

*కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అసోసియే షన్ పిలుపు మేరకు కామేప ల్లి మండల ఫోటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుక లను కొత్త లింగాల లో బు ధవారం ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా అసోసియేషన్ జెండాను ఆవిష్కరించి వేడుకలను లాంఛనంగా ప్రారంభించా రు.ఈ కార్యక్రమం మండల ప్రెసిడెంట్ వరికొల్లు ఉపేందర్, సెక్రటరీ షేక్ జహీర్, ట్రెజరర్ వరికొల్లు నగేష్ ల నాయకత్వంలో వైభవంగా జరిగింది.సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు.సంఘం అభివృద్ధికి, ఫోటోగ్రఫీ రంగానికి సేవలుందించిన పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లను, మహిళా ఫోటోగ్రాఫర్ను వేడుకల్లో భాగంగా శాలువాలు,జ్ఞాపికలతో ఘనంగా సన్మానించడం జరిగింది.

సన్మానం పొందిన వారిలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు
శ్రీను (ముచ్చర్ల), రాఘవయ్య (పండితాపురం)
హుస్సేన్ ( గోవింద్రాల )
కామా వెంకన్న (కామేపల్లి)
బండి వెంకన్న (కామేపల్లి)
షేక్ జహీరా బేగం (మహిళా ఫోటోగ్రాఫర్) లు ఉన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి వరికోల్లు లక్షీ ్మనారాయణ, గౌరవ అధ్యక్షులు రాయల రాఘవయ్యతో పాటు సభ్యులు గురుమూర్తి, శంకర్, జలీల్, రవీందర్, మహేందర్, ఆరిఫ్, కోటి, రవి, సాయి,మండల ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# నేడు సత్తుపల్లి మండలంలో మంత్రి పొంగిలేటి పర్యటన

**సత్తుపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త**

రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సత్తుపల్లి మండలంలో పర్యటించనున్నట్లు మంత్రి కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి బుధవారం తెలిపారు. గురువారం ఉదయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చింతలపూడి మండలం లింగపాలెం, ఎర్రంపల్లి, ప్రగడవరం గ్రామాల్లో జరిగే ప్రైవేట్ కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి పాల్గొంటారు. అనంతరం రాష్ట్రప్రభుత్వంఆధ్వర్యంలో బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని పలు గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూరి సర్వే విధానాలనుమండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో భూ రీ సర్వేపై స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డినిర్వహించనున్నారు. మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో




గురువారం కడాస్ట్రల్, నాన్‌కడాస్ట్రల్ గ్రామాల భూ రీ సర్వేపై రైతుల ముఖాముఖి, ప్రత్యేక అవగాహన సదస్సు మంత్రి నిర్వహించనున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఈ కార్యక్రమాన్ని సత్తుపల్లి శాసనసభ్యురాలు మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు మంత్రి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. ఈ సదస్సులో బేతుపల్లి రెవెన్యూ పరిధిలోని బేతుపల్లి, రామానగరం, తాళ్లమడ, గంగారం, నారాయణపురం, రామగోవిందపురం, పాకాలగూడెం పంచాయతీల ప్రతినిధులు, రైతులు పాల్గొన్న ఉన్నారు. భూముల రీ సర్వే ప్రక్రియ, హక్కుల నమోదుపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసుకునేందుకు సంబంధిత గ్రామాల రైతులందరూ పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటలకుసత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ నగర్ లోని నిర్మించిన అర్బన్ ప్రైమరీహెల్త్ సెంటర్ ను మంత్రి ప్రారంభించనున్నారు. అదేవిధంగా శివ సాయి నగర్ లోని మున్సిపల్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి మంత్రి పొంగిలేటి శంకుస్థాపన చేయనున్నారు అని కార్యాల ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు.

# కల్లూరు నియోజకవర్గ పునర్విభజనపై ప్రజా ఉద్యమానికి సమయం ఆసన్నమైంది

**వెలమర్తి సంజయ్ కుమార్,**

**అడ్వకేట్ ఖమ్మం**

**కల్లూరు, ఆగష్టు 19, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలో ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజనపై ప్రస్తుతం జరుగుతున్న చర్చలు కేవలం రాజకీయ సరిహద్దుల మార్పుగా చూడకూడదు. ఇవి రాబోయే దశాబ్దాల పాటు ఒక ప్రాంతం యొక్క పరిపాలనా సౌలభ్యం, అభివృద్ధి, నిధుల కేటాయింపు, ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలను ప్రభావితం చేసే కీలక నిర్ణయాలు. ముఖ్యంగా ప్రతిపాదిత కల్లూరు నియోజకవర్గంలో కల్లూరు, ఏన్కూరు, కారేపల్లి, సింగరేణి ప్రాంతాలను కలపాలనే ప్రతిపాదనపై ప్రజలు లోతుగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ముందుగా ఒక విషయం స్పష్టంగా గుర్తుంచుకోవాలి. అధికారిక డీలిమిటేషన్ నోటిఫికేషన్ వెలువడే వరకు ఇవి తుది నిర్ణయాలు కావు. అయితే ప్రతిపాదిత మార్పులపై ప్రజలు ఇప్పటి నుంచే తమ అభిప్రాయాలను స్పష్టంగా తెలియజేయడం ప్రజాస్వామ్యంలో వారి హక్కు మాత్రమే కాదు!!బాధ్యత కూడా. కల్లూరు ప్రాంతానికి పరిపాలనా, భౌగోళిక, రవాణా, సామాజిక సంబంధాల పరంగా సహజమైన అనుబంధం ఉన్న మండలాలను కలిపి ఒక సమగ్ర నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయడం అభివృద్ధికి మరింత అనుకూలంగా ఉంటుంది. దీనికి భిన్నంగా కల్లూరుతో ప్రత్యక్ష పరిపాలనా లేదా భౌగోళిక అనుబంధం తక్కువగా ఉన్న కారేపల్లి, సింగరేణి ప్రాంతాలను బలవంతంగా కలపడం వల్ల నియోజకవర్గం భౌగోళికంగా విస్తరించి, ప్రజలకు పరిపాలనా సౌలభ్యం తగ్గే అవకాశం



ఉంది. మరోవైపు, కల్లూరు–ఏన్కూరు–తల్లాడ మండలాలను కలిపి ఒక నియోజకవర్గంగా ఏర్పాటు చేస్తే, ఈ ప్రాంతాలకు ఇప్పటికే ఉన్న సామాజిక, ఆర్థిక, రవాణా సంబంధాలు మరింత బలోపేతం కావచ్చు. గతంలో సత్తుపల్లి నియోజకవర్గంలో కల్లూరు ప్రాంతం భాగంగా ఉండి ఎస్సీ రిజర్వేషన్ పరిధిలో ఉన్న నేపథ్యంలో, భవిష్యత్ పునర్విభజనలో కూడా ప్రజల ప్రయోజనాలు, పరిపాలనా అనుకూలత, రిజర్వేషన్ అవసరాలను సమన్వయం చేయడం అవసరం. అదేవిధంగా వైరా–కొణిజర్ల ప్రాంతాలకు సమీపంగా ఉన్న కారేపల్లి, సింగరేణి ప్రాంతాలను వైరా నియోజకవర్గంతో అనుసంధానించడం పరిపాలనా పరంగా పరిశీలించదగిన ప్రత్యామ్నాయంగా కనిపిస్తోంది. నియోజకవర్గాల సరిహద్దులు రాజకీయ ప్రయోజనాలకే కాకుండా ప్రజల రోజువారీ పరిపాలనా అవసరాలకు అనుగుణంగా ఉండాలి. కొత్త నియోజకవర్గం ఏర్పడటం అంటే కేవలం కొత్త పేరు రావడం కాదు. భవిష్యత్తులో డివిజన్ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు, పరిపాలనా సంస్థలు, అభివృద్ధి నిధులు, మౌలిక వసతులు, విద్యా–వైద్య సదుపాయాలు, రహదారులు, ప్రభుత్వ సేవలు వంటి అంశాలపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందువల్ల మొదటి నుంచే సరైన భౌగోళిక నిర్మాణం ఉండటం అత్యంత కీలకం. ఇది ఏ ఒక్క పార్టీకి సంబంధించిన విషయం కాదు. ఇది కల్లూరు ప్రాంత భవిష్యత్తుకు సంబంధించిన ప్రజా సమస్య. రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, పౌర సమాజం, న్యాయవాదులు, మేధావులు, యువత, రైతులు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజలు ఈ అంశంపై ఒక వేదికపైకి రావాలి. ప్రజలు భావోద్వేగంతో కాకుండా సమగ్ర సమాచారం, భౌగోళిక అనుబంధం, పరిపాలనా సౌలభ్యం, ప్రజా ప్రయోజనం అనే నాలుగు ప్రాతిపదికలపై తమ అభిప్రాయాన్ని నమోదు చేయాలి. అవసరమైతే అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలి, ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి, ప్రజాప్రతినిధులను కలిసి తమ అభ్యంతరాలను తెలియజేయాలి. కల్లూరుకు సంబంధం లేని ప్రాంతాలను కలపడం వల్ల భవిష్యత్తులో అభివృద్ధి అవకాశాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడితే, దాని ప్రభావం ఒక్క ఎన్నికల కాలానికే పరిమితం కాదు; ఒకటి రెండు దశాబ్దాల పాటు కొనసాగవచ్చు. అందుకే ఇప్పుడే స్పందించాలి. నియోజకవర్గం ఎలా ఉండాలి అనేది రాజకీయ నాయకులు మాత్రమే నిర్ణయించే విషయం కాదు!!ఆ నియోజకవర్గంలో జీవించే ప్రజల గొంతుక కూడా వినిపించాలి. కల్లూరు నియోజకవర్గం!!ప్రజలకు చేరువగా, పరిపాలనకు అనుకూలంగా, అభివృద్ధికి బలంగా" ఉండేలా పునర్విభజన జరగాలన్నదే మన ప్రధాన డిమాండ్ కావాలి. భవిష్యత్ తరాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, ప్రజాస్వామ్య పద్ధతిలో, శాంతియుతంగా, ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం ఇదే అని వెలమర్తి సంజయ్ కుమార్ అడ్వకేట్ ఖమ్మం తెలిపారు.

# ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా 25వ మహాసభలు జయప్రదం చేయండి

**కొమ్మినేని సుధాకర్**

**పెనుబల్లి, ఆగష్టు 19, ప్రభాతవార్త**

అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఖమ్మం జిల్లా 25వ మహాసభలు 21వ తేదీన చింతకాని మండలం కొదుమూరు గ్రామంలో జరుగుతున్నాయని, ఈ మహాసభలను జయప్రదం చేయడానికి యువత అధిక సంఖ్యలో తరలి రావాలని సీపీఐ పెనుబల్లి మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్ పిలుపునిచ్చారు. బుధవారం మహాసభల ప్రచార కార్యక్రమం లో భాగంగా మండల పరిధి లోని



లింగగూడెం, గట్టుగూడెం గ్రామాల్లో యువతను కలిసి 21వ తేదీన జరిగే ఏఐవైఎఫ్ 25వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు ఈ మహాసభలకు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ నాయకులు భాగం హేమంతరావు ,ఇంకా రాష్ట్ర, జిల్లా నేతలు పాల్గొంటారని తెలిపారు. ఈ మహాసభల్లో యువత ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి ఆందోళనలకు రూపకల్పన చేస్తామని తెలిపారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దోజు శ్రావణ్, గ్రామ యువజన నాయకులు పద్దం దేవి, ఎలకం నరసింహారావు, మడకం పుల్లారావు, మడకం నాగేంద్ర, పద్దం రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపాలిటీలో డ్రైనేజీలను పరిశీలించిన కాంగ్రెస్ నేత, కౌన్సిలర్స్

**సత్తుపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త**



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు మహాత్మా గాంధీ రోడ్డు లో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, వార్డు కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, దేవి శ్రీను, విరివాడఅపర్ణ నాగభూషణం లు బుధవారం పరిశీలించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయకుమార్ల సహాయ సహకారాలతో మున్సిపల్ కమిషనర్ కే నర్సింహం ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో చేపట్టిన డ్రైనేజీ లను నాణ్యతతో పనులు వేగవంతంగా నిర్మించాలని కమల్ పాషా, కౌన్సిలర్సు, అధికారులకు సూచించారు. మున్సిపాలిటీలోని ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించటమే లక్ష్యంగా అభివృద్ధిపనులుచేపడుతున్నట్లు వారు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

**శివరామకృష్ణ**

**సత్తుపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త**

ఈనెల 23, 24, తేదీల్లో జరగనున్న ఖమ్మం జిల్లా ఎఐటియుసి మహాసభ ప్రచారంలో భాగంగా సత్తుపల్లి పట్టణంలో విస్తృతప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికులను ఉద్దేశించి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శివరామకృష్ణ మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నూతనంగా తీసుకువచ్చిన కనీస వేతన చట్టం ఇప్పుడు ఇచ్చే వేతనాల కంటే తక్కువగా ఉన్నదని, తక్షణమే మున్సిపల్ కార్మికులందరికీ కనీస వేతనం రూ 26,000 రూపాయలు ఇచ్చి వారిని అదుకోవాలని, ఈ సందర్భంగా శివ రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు హెల్త్ కార్డులు, ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. ఈకార్యక్రమంలోఏఐటియుసి ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ సత్తుపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరఅధ్యక్షులు తడికమల్ల యోబు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి తగర్త శీను, ఇనపనూరి శ్రీకాంత్, కాంతమ్మ, అలివేలు, పురుషోత్తం, రామారావు, కేశవరావు, షేక్ బుడెన్, రావేలు, సత్యనారాయణ, అర్జున్ రమేష్ మరియు కార్మికులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లాలో 28 మోడల్ సోలార్ విలేజ్‌లు ఎంపిక

**తొలి విడతలో గృహాజ్యోతి లబ్ధిదారులకు ప్రాధాన్యత**

**ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 17,426 సర్వీస్ లు గుర్తింపు**

**టీజీ రెడ్కో ఉమ్మడి జిల్లా మేనేజర్ పి.అజయ్ కుమార్ వెల్లడి**



**నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 28 గ్రామాలను సోలార్ మోడల్ విలేజ్ లు గా ఎంపిక చేసినట్లు టీజీ రెడ్కో జిల్లా మేనేజర్ పి. అజయ్ కుమార్ వెల్లడించారు. బుధవారంచెరువుమాధారం గ్రామం నందు ఏర్పాటు చేస్తున్న మోడల్ సోలార్ విలేజ్ పథకం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 28 గ్రామాలలో మొత్తం 17,426 సర్వీస్ లను గుర్తించినట్లు చెప్పారు. సోలార్ వెలుగులు ఏర్పాటులో మొదటగా గృహజ్యోతి లబ్ధిదారులకు ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు చెప్పారు. అందులో 4,669 వ్యవసాయ కనెక్షన్ లు ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సోలార్ మోడల్ విలేజ్ పథకం పనులు శర వేగంగా సాగుతున్నట్లు చెప్పారు. వ్యవసాయం కు 7.5 కిలో వాట్ల సోలార్ పంపు సెట్స్, గృహాలకు 2 కిలో వాట్ల రూఫ్టఫ్ సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాలలో స్వచ్ఛమైన, పునరుత్పాదక విద్యుత్ ను ప్రోత్సాహించటంతో పాటు ప్రజలకు అదనపు విద్యుత్ ను గ్రిడ్ కు ఎగుమతి చేయటం ద్వారా అదనపు ఆదాయం పొందే అవకాశం ఉందని చెప్పారు. లబ్దిదారులకు ఎలాంటి ఖర్చు లేకుండా, ఇళ్ల పై 2 కిలో వాట్స్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయటానికి దాదాపు రూ.1.36 లక్షలు, వ్యవసాయ కనెక్షన్ లకు 7.5 కిలో వాట్ల సోలార్ పంపు సెట్ ఏర్పాటు కు రూ.4.95 లక్షలు ఖర్చు అవుతుందన్నారు. ఇంటి యాజమానులకు ఏడాదికి కనీసం రూ.20 వేల వరకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. ఈ పథకం వలన విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవటంతో పాటు వినియోగం అనంతరం విద్యుత్ గ్రిడ్ కు ఎగుమతి చేసి అదనపు ఆదాయం పొందుతారని పేర్కొన్నారు. సోలార్ ప్లాంట్స్ ఏర్పాటుకు ప్రజలు, రైతులు సహకరించాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతీ కుటుంబం ఈ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

# విద్యార్థులకు అండగా అంబటి ఈశ్వర్

**జేఎన్‌టీయూ హాస్టల్‌లో భోజనం నాణ్యతపై విద్యార్థుల ఆందోళన..**

**ప్రిన్సిపాల్‌తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవ**

**ప్రభాత వార్త ఖమ్మం రూరల్**

విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ యువ నాయకుడు అంబటి ఈశ్వర్ అండగా నిలిచారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జేఎన్‌టీయూ కళాశాల హాస్టల్‌లో భోజనం నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ విద్యార్థులు ధర్నాకు దిగిన విషయం తెలుసుకున్న ఆయన అక్కడికి చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, హాస్టల్‌లో నెలకొన్న పరిస్థితులపై ఆరా తీశారు.

**భోజనం బాగాలేదంటూ ఆందోళన**

జేఎన్‌టీయూ హాస్టల్‌లో కొంతకాలంగా అందిస్తున్న భోజనం నాణ్యతపై విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. భోజనం సక్రమంగా లేకపోవడంతో తాము ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, నాణ్యమైన ఆహారం అందించాలని కోరుతూ విద్యార్థులు ఆందోళన చేపట్టారు. హాస్టల్‌లో ఉంటూ చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం అత్యంత ముఖ్యమని వారు పేర్కొన్నారు.విద్యార్థులు ధర్నా చేస్తున్న



విషయం తెలుసుకున్న అంబటి ఈశ్వర్ వెంటనే అక్కడికి చేరుకున్నారు. విద్యార్థుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి.. హాస్టల్‌లో భోజనం ఎలా అందిస్తున్నారు.. నాణ్యత విషయంలో ఏ సమస్యలు ఉన్నాయి అనే అంశాలను విద్యార్థులతో మాట్లాడి తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను సావధానంగా విన్న ఆయన, సమస్యను సంబంధిత కళాశాల యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

**ప్రిన్సిపాల్‌తో చర్చ**

అనంతరం అంబటి ఈశ్వర్ కళాశాల ప్రిన్సిపాల్‌తో మాట్లాడారు. హాస్టల్‌లో భోజనం విషయంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలంటే హాస్టల్‌లో వారికి మంచి వాతావరణంతో పాటు నాణ్యమైన భోజనం అందించాల్సిన అవసరం ఉందన్నారు. భోజనం నాణ్యతపై విద్యార్థులు ఆందోళనకు దిగే పరిస్థితి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను కోరారు.విద్యార్థుల సమస్యను ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు భోజనం నాణ్యతను మెరుగుపరిచి, ఇకపై విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అంబటి ఈశ్వర్ సూచించారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రిన్సిపాల్ స్పందించడంతో విద్యార్థులు సైతం ఆందోళన విరమించే దిశగా ముందుకు వచ్చారు.

**విద్యార్థుల పక్షాన నిలుస్తా**

ఈ సందర్భంగా అంబటి ఈశ్వర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా వారి సమస్యలను చిన్నవిగా చూడకుండా సత్వరమే పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. హాస్టల్‌లో ఉంటూ చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం అత్యంత ప్రాధాన్యమైన అంశమని పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యను తెలుసుకున్న వెంటనే స్పందించి వారి వద్దకు వచ్చి, ప్రిన్సిపాల్‌తో నేరుగా మాట్లాడి పరిష్కారానికి చొరవ చూపిన అంబటి ఈశ్వర్‌కు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను పెద్దది చేయకుండా సంబంధిత యాజమాన్యంతో చర్చించి పరిష్కారం చూపేందుకు కృషి చేయడంపై విద్యార్థులు అభినందించారు.

# డివైండర్ డీకొని క్యాబిన్ పై పడ్డ గ్రానైట్ బండ

**క్యాబిన్ లో ఇరుక్కుని తీవ్ర గాయాలతో బయటపడ్డ డ్రైవర్**

**నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**

గ్రానైట్ రాళ్ల తో వెళ్తున్న లారీ ప్రమాదవశాత్తు డివైండర్ ను డీకొనటంతో ప్రమాదం జరిగింది. డ్రైవర్ కు తీవ్ర గాయాలైయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం తెల్లవారు జామున నేలకొండపల్లి నుంచి ఖమ్మం వెళ్తున్న గ్రానైట్ లారీ ప్రమాదానికి గురైంది. నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం ముదిగొండ మండలం లోని గోకినేపల్లి గ్రామాల మధ్య జాతీయ రహదారి పై లారీ ప్రమాదవశాత్తు డివైండర్ ను ఢీకొట్టింది. దీంతో గ్రానైట్ రాళ్లు క్యాబిన్ పై పడటంతో డ్రైవర్ నాగరాజు క్యాబిన్ లో ఇరుక్కున్నారు. సమాచారం అందుకున్న నేషనల్ హైవే సిబ్బంది ఘటనా స్థలం కు చేరుకుని క్యాబిన్అద్దాలను పగలగొట్టి డ్రైవర్ ను సురక్షి తంగా బయటకు తీశారు. తీవ్ర గాయాలైన డ్రైవర్ ను చికిత్స కోసం ఖమ్మం



ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. టైర్ పంచర్ కావటం వలన లారీ డివైండర్ ను డికొట్టి నట్లు తెలిసింది. ఈ ప్రాంతంలో అధిక లోడు తో గ్రానైట్ వాహా నాలు తిరగటం, అతి వేగంగా నడపటం వలన ఇటీవల అనేక ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి.




# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన బాల్య స్నేహితులు

**నేలకొండపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:**



నేలకొండపల్లి గ్రామానికి చెందిన కందికొండ శ్రీనివాసరావు ఇటీవల మృతి చెందారు. ఈ మృతిని పురస్కరించుకొని మృతుడు కందికొండ శ్రీనివాసరావు నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు చదువుకున్నప్పటి 198687 బ్యాచ్ సంవత్సరపు పదవ తరగతి పాఠశాల పూర్వ విద్యార్థుల బాల్య మిత్రబృందం రూ.52,222లు ఆర్థిక సహాయాన్ని బుధవారం కందికొండ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. కష్ట సమయంలో తోటి మిత్రుడు కందికొండ శ్రీనివాసరావు కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థుల మిత్రబృందం సేవాభావాన్ని స్థానికులు, బంధుమిత్రులు కొనియాడుతూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ఉన్నత 198687 పదవ తరగతి బ్యాచ్ పాఠశాల పూర్వ విద్యార్థుల మిత్రబృందం వేల్పుల శ్రీనివాసరావు, వెక్కిరాల శ్రీనివాసరావు, దండా రవీంద్రబాబు, ఎన్.వి. సత్యనారాయణ, ఎస్.కే జావేద్, మామిడి వీరభద్రం, దేవండ్ల నరసింహారావు, పగిడికత్తుల నిర్మల, బుస్సా శ్రీనివాసరావు, మారోజు గోపాలాచారి, కందికొండ శ్రీనివాస్, సామాల కోటేశ్వరరావు, మొగులోజు కృష్ణ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**నేలకొండపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బుధవారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు స్థానిక ఎంపీడీవో యం. యర్రయ్య, ఎంపీఓ యం.శ్రీనివాసరావు లకు సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూగ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జిఓ 51 ను సవరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ గ్రామ పంచాయతీ కార్మికులు ఎస్.కె.రహమతుల్లా, గోపి, వీరబాబు, భూక్య నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, బాబు తదితరులు పాల్గొన్నారు.



# కబ్జా భూములు స్వాధీనం చేసుకుని పేదలకు పంచాలి





**ఆక్రమణలపై క్షేత్రస్థాయి విచారణకు మంత్రి పొంగులేటి ఆదేశం**

**అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలం ఇస్తాం**

**పల్లెగూడెం సమగ్ర అభివృద్ధికి రూ.61.76 కోట్లు కేటాయించినట్లు వెల్లడి**

**ప్రభాతవార్త: ఖమ్మం రూరల్ :**

పల్లెగూడెంలోని ప్రభుత్వ, అసైన్డ్ భూములను అక్రమంగా ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని, గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణలను గుర్తించి వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ. 20లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి అర్హుడికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకోసమే భూములను సమీకరించిఇళ్ల స్థలాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

**రూ.61.76 కోట్లతో ప్రగతి పరుగులు...**

పల్లెగూడెం సమగ్ర వికాసానికి రూ.61.76 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి ప్రకటించారు. గ్రామంలో ఇప్పటికే రూ.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తయిందని, గొల్లగూడెం నుంచి పల్లెగూడెం వరకు ఎన్ఎస్పీ కాల్వ గట్టుపై రూ.5.80 కోట్లతో మోడల్ సీసీ రోడ్డు పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా, పల్లెగూడెం నుంచి మంగళగూడెం వరకు రూ.55 కోట్లతో చేపట్టే బీటీ రోడ్డు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. రూ.20 లక్షల వ్యయంతో పంచాయతీ కార్యాలయ భవనాన్ని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నాణ్యతతో పూర్తి చేయడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులను మంత్రి అభినందించారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

**ఈ నెల 31లోగా పింఛన్ల దరఖాస్తు...**

అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు , గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండపల్లి చుట్టూ...ఆర్థిక వివాదాల ఉచ్చు!!

**రోజుకో ఆరోపణ.. రోజుకో ఫిర్యాదు?**

**రూ.33 కోట్లకుపైగా ఐపీ వ్యవహారం**

**లావాదేవీలపై పెరుగుతున్న అనుమానాలు**

**పోలీస్ విచారణలోఅసలు విషయాలు వెలుగులోకి వచ్చేదెన్నడు..?**



**ఇల్లందు, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

కొండపల్లి గణేష్ పేరు చుట్టూ తిరుగుతున్న ఆర్థిక వివాదాలు ఇప్పుడు రోజురోజుకూ మరింత విస్తరిస్తున్నాయన్న చర్చ ఇల్లందులో హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే నమోదైన కేసులు, ఐపీ వ్యవహారం, పలువురు చేస్తున్న ఆర్థిక ఆరోపణల నేపథ్యంలో అసలు లావాదేవీల పరిమాణం ఎం? ఇంకా ఎంతమంది బాధితులు ఉన్నారు? అన్న ప్రశ్నలు పోలీసుల దర్యాప్తులో కీలకంగా మారినట్లు సమాచారం.

**గణేష్ వ్యవహార గుట్టంతా బయటపడుతుందా?**

పరిచయాలు, స్నేహాలు, వ్యాపార సంబంధాల ఆధారంగా ఆర్థిక లావాదేవీలు సాగించారని కొందరు ఆరోపిస్తున్న నేపథ్యంలో కొండపల్లి గణేష్ వ్యవహారంపై వరుస ఫిర్యాదులు వస్తున్నట్లు తెలుస్తోంది. రియల్ ఎస్టేట్, ఇతర వ్యాపారాల్లో పెట్టుబడుల పేరుతో డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన వివరాలే నిజమైతే ఈ వ్యవహారం ఒక్క ప్రాంతానికే పరిమితం కాలేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇల్లందు నుంచి హైదరాబాద్ వరకు ఆర్థిక సంబంధాలు విస్తరించాయా? అనే కోణంలో కూడా పరిశీలన జరగాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**రూ.100 కోట్ల ప్రశ్నకు సమాధానం ఎవరు చెబుతారు?**

కొండపల్లి గణేష్‌కు సంబంధించిన వ్యవహారంలో రూ.33 కోట్లకు పైగా ఐపీ దాఖలైనట్లు ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఇతర లావాదేవీలు, ఫిర్యాదులు కూడా కలిస్తే మొత్తం మొత్తం మరింత పెరిగే అవకాశం ఉందన్న చర్చ కొనసాగుతోంది. రూ.100 కోట్ల వరకు వ్యవహారం వెళ్లిందన్న ప్రచారంలో వాస్తవమెం?ఎంత మొత్తం ఎవరి నుంచి తీసుకున్నారు?ఎంత తిరిగి చెల్లించారు?ఎంత బకాయి ఉంది?ఈ ప్రశ్నలకు సమాధానాలు లెక్కల పుస్తకాలు, బ్యాంకు లావాదేవీలు, ఒప్పందాలు, కోర్టు రికార్డుల ద్వారానే తేలాల్సి ఉంది.

**ఇల్లందులోనే మరిన్ని లావాదేవీలున్నాయా?**

ఇల్లందులో వ్యాపార, వ్యక్తిగత అవసరాలు, పెట్టుబడుల పేరుతో పలువురి నుంచి భారీ మొత్తాలు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిట్టీలు, పెట్టుబడుల పేరుతో కొందరు రిటైర్డ్ ఉద్యోగులు కూడా డబ్బులు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది.

**ఇప్పటివరకు బయటకు రాని బాధితులు ఎవరైనా ఉన్నారా?**

ఉంటే వారు ఎప్పుడు ఫిర్యాదు చేస్తారు? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.లడ్డూ వ్యవహారం నుంచి రియల్‌ఎస్టేట్ వరకు.. హైదరాబాద్‌లో జరిగిన గణేష్ లడ్డూ వ్యవహారంలో భారీ మొత్తాల ఖర్చు అంశం చర్చకు రావడం, మరోవైపు రియల్‌ఎస్టేట్ పెట్టుబడులకు సంబంధించిన ఆరోపణలు వినిపించడం నేపథ్యంలో కొండపల్లి గణేష్ ఆర్థిక కార్యకలాపాలపై ప్రశ్నలు పెరుగుతున్నాయి. అయితే లడ్డూ ఖర్చు చేసిన మొత్తం లేదా ఇతర ఆర్థిక వ్యవహారాలను అక్రమ లావాదేవీలుగా నిర్ధారించేందుకు అధికారిక దర్యాప్తు ఆధారాలు అవసరం.

బయటకు తీసుకొస్తాం" అంటున్న సన్నిహితులు?

కొండపల్లి గణేష్‌కు సన్నిహితంగా ఉన్న కొందరు ఆయనకు న్యాయపరమైన సహాయం అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. బెయిల్ కోసం న్యాయవాదులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇదిలా ఉండగా, ఆయనకు సన్నిహితంగా ఉన్న వ్యక్తుల వ్యాపార, ఆర్థిక సంబంధాలపై కూడా దర్యాప్తు సంస్థలు దృష్టి సారిస్తాయా? అన్నది వేచి చూడాల్సిందే .

పూలదండలతో హైదరాబాద్‌కు వెళ్లే యోచన?

గణేష్‌కు మద్దతుగా కొందరు సన్నిహితులు హైదరాబాద్‌కు వెళ్లి ఆయనను కలవాలని భావిస్తున్నట్లు స్థానికంగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయానికి సంబంధించి అధికారిక ధృవీకరణ లేదు.గణేష్ వ్యవహారానికి అసలు ముగింపు ఎక్క?ఇప్పటివరకు వెలుగులోకి వచ్చిన ఆరోపణలు ఒక ఎత్తయితే.. ఇంకా ఎన్ని ఫిర్యాదులు వస్తాయి? ఎంత మొత్తంలో ఆర్థిక లావాదేవీలు జరిగాయి? ఎవరెవరితో సంబంధాలు ఉన్నాయి? అన్నదే ఇప్పుడు ప్రధాన చర్చ."ఆరోపణలకు సమాధానం మాటలతో కాదు..ఆధారాలతోనే.లెక్కలకు సమాధానం ప్రచారంతో కాదు..పత్రాలతోనే."కొండపల్లి గణేష్‌పై ఉన్న ఆరోపణల్లో వాస్తవం ఎంత? నిర్ధారణ ఎంత? అన్నది పోలీసుల దర్యాప్తు, కోర్టు ప్రక్రియలోనే తేలాల్సి ఉంది.బాధితుల ఫిర్యాదులు పెరిగితే..దర్యాప్తు పరిధి విస్తరితే..కొండపల్లి గణేష్ వ్యవహారంలో మరిన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేకపోలేదు.



# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి**

**కొత్తగూడెం, ఆగష్టు 19 ప్రభాతవార్త:**

ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా ఐడీఓసీ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి జిల్లా కలెక్టర్ అంకిత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లోని వ్యత్యాసాలను గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తైన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు. నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియకు సంబంధించిన స్థితిగతులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. జిల్లాలో ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్ ప్రక్రియలో గుర్తించిన వివరాల్లోని వ్యత్యాసాలు (అనోమలీస్), మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను నియోజకవర్గాల వారీగా వివరించారు. పినపాక నియోజకవర్గంలో 39,670 వివరాల్లో వ్యత్యాసాలు (అనోమలీస్), 16,421 నో మ్యాపింగ్, ఇల్లెందు నియోజకవర్గంలో 37,660 వివరాల్లో వ్యత్యాసాలు, 5,656 నో మ్యాపింగ్, కొత్తగూడెం నియోజకవర్గంలో 46,743 వివరాల్లో వ్యత్యాసాలు, 23,428 నో మ్యాపింగ్ ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో 28,994 వివరాల్లో వ్యత్యాసాలు, 7,361 నో మ్యాపింగ్, భద్రాచలం నియోజకవర్గంలో 27,162 వివరాల్లో వ్యత్యాసాలు, 7,340 నో మ్యాపింగ్ ఉన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో కొత్తగూడెం ఆర్డీవో మధు, ఎన్నికల విభాగం సూపరింటెంట్ రంగ ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు దిశానిర్దేశం చేయాలి...

**రైతులకు సబ్సిడీ విత్తనాలను పంపిణీ...**

**పెండింగ్ దరఖాస్తులపై ఫోకస్**

**ఇన్‌పుట్ డీలర్లకు సర్టిఫికెట్లు పంపిణి చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్**

**కొత్తగూడెం, ఆగష్టు 19 ప్రభాతవార్త**

రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతికతను చేరవేస్తూ ఇన్‌పుట్ డీలర్లు పారా ఎక్స్‌టెన్షన్ ప్రొఫెషనల్స్‌గా కీలకపాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ సూచించారు. చుంచుపల్లి రైతు వేదికలో దేశీ శిక్షణ పూర్తి చేసిన 39 మంది ఇన్‌పుట్ డీలర్లకు ఆయన డిప్లొమా సర్టిఫికెట్లు అందజేశారు. లోటు వర్షపాతం, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామ్నాయ పంటలను ఎంచుకునేలా అవగాహన కల్పించాలన్నారు. పంటల మార్పిడి, ఆయిల్‌పామ్, కూరగాయలు, మిరప వంటి పంటల సాగును ప్రోత్సహించాలని సూచించారు. భూసార పరిరక్షణ, సేంద్రియ కర్బనం పెంపు, నీటి పొదుపు, సబ్సిడీ విత్తనాల వినియోగంపై రైతులకు సాంకేతిక సూచనలు ఇవ్వాలని తెలిపారు. దేశీ శిక్షణలో ప్రతిభ కనబరిచిన గుడిపాటి విజయభాస్కర్ గోల్డ్ మెడల్, అనగారి కళ్యాణ్ సిల్వర్ మెడల్ సాధించడంపై కలెక్టర్ అభినందించారు. అనంతరం రైతులకు సబ్సిడీ విత్తనాలను పంపిణీ చేశారు.పెండింగ్ దరఖాస్తులపై ఫోకస్అనంతరం చుంచుపల్లి తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూ భారతి, సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి దరఖాస్తును పరిశీలించి, జాప్యానికి కారణాలను గుర్తించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా రికార్డులు, ఆధారాలు, క్షేత్రస్థాయి వివరాలను పరిశీలించిన తర్వాతే దరఖాస్తులపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ప్రజలకు అవసరమైన రెవెన్యూ ధ్రువీకరణ పత్రాలను కూడా కాలపరిమితిలో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఫెసిలిటేటర్ డేవిడ్ జైపాల్ రావు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇన్‌పుట్ డీలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## తీజ్ వేడుకలకు ఎస్పీ రోహిత్ రాజుకు ఆహ్వానం

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 19 ప్రభాతవార్త:**



బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని ప్రగతి మైదానంలో నిర్వహిస్తున్న తీజ్ వేడుకల్లో భాగంగా 15 నుండి 23వ తేదీ వరకు జరగనున్న తీజ్ వేడుకలలో భాగంగా ఈనెల 21వ తేదీన శుక్రవారం సాయంత్రం 6 గంటలకు పోలీస్ శాఖ లో పనిచేస్తున్న బంజారా ఉద్యోగస్తులు పాల్గొనున్నారు. ఈ తీజ్ వేడుకల్లో భాగంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజును ఆహ్వానించారు. ఈ మేరకు ఎస్పీని ఆయన కార్యాలయంలో బుధవారం కలిసి శాలువాతో సత్కరించి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ బానోత్ వీరు నాయక్ మాట్లాడుతూ బంజారా తీజ్ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రతిరోజు బంజారాల సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా వేడుకలు కొనసాగుతున్నాయన్నారు. శుక్రవారం జరిగే వేడుకలకు జిల్లాలోని పోలీస్ శాఖ, వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా నాయకులు గుగులోత్ భద్రు, బానోత్ భరత్, వినోద్, మురళి, లాలు, రాజా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారాంతపు సంతకు సౌకర్యాలు కల్పించాలి

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 19 ప్రభాతవార్త:**

కార్పొరేషన్ పరిధిలో నిర్వహిస్తున్న వారాంతపు సంతకు కనీస సౌకర్యాలు కల్పించకుండా వ్యాపారుల నుంచి టాక్స్ పేరుతో వసూళ్లు చేయడం సరికాదని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాటోత్ వెంకన్న నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంత నిర్వహణకు అనువైన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. సంత ప్రాంగణంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో వ్యాపారులు, వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షం కురిసిన వెంటనే సంత ప్రాంతం మొత్తం మురుగునీటితో నిండిపోతుండటంతో వ్యాపారులు అదే నీటిలో సరుకులు ఏర్పాటు చేసుకుని విక్రయించాల్సి వస్తోందన్నారు. దీనివల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం జాతీయ రహదారికి ఇరువైపులా సంత నిర్వహించడం వల్ల ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజల భద్రత, వ్యాపారుల సౌకర్యం, పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు వెంటనే స్పందించాలని, వారాంతపు సంతకు సురక్షితమైన, అన్ని సౌకర్యాలు కలిగిన ప్రత్యామ్నాయ స్థలాన్ని కేటాయించాలని జాటోత్ వెంకన్న నాయక్ డిమాండ్ చేశారు.



# ఏజెన్సీ జీవోలను పకడ్బందీగా అమలు చేయాలి

**ఏజెన్సీ బంద్‌కు నిరుద్యోగ జేఏసీ పిలుపు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సంపూర్ణ బంద్**

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 19 ప్రభాతవార్త:**



ఏజెన్సీ ప్రాంతాల్లో అమలులో ఉన్న చట్టాలు, ప్రభుత్వ జీవోలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరుద్యోగ జేఏసీ, ఏజెన్సీ నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ బంద్‌కు పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా జేఏసీ చైర్మన్ భూక్య కుమార్ ఈ బంద్‌ను ప్రకటించారు. ఇందులో భాగంగా బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యాసంస్థలు, షాపింగ్ కాంప్లెక్సులను సంపూర్ణంగా మూసివేసి బంద్‌ను విజయవంతం చేశారు. ప్రస్తుతం సివిల్ కానిస్టేబుల్ పోస్టుల భర్తీలో జీవో నంబర్ 49 ప్రకారం 75 శాతం పోస్టులను ఏజెన్సీ గిరిజనులకు కేటాయించాలని భూక్య కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణలోని 12 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఒక ఎమ్మెల్సీ వెంటనే చొరవ తీసుకుని జీవో 49ను అమలు చేయించి ఏజెన్సీ నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 70 నుంచి 80 శాతం వరకు గిరిజన జనాభా ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాలు, ఉద్యోగాలు, అభివృద్ధి ఫలాల్లో వారికి తగిన వాటా దక్కడం లేదని భూక్య కుమార్ ఆరోపించారు. గిరిజనుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం గిరిజన చట్టాలు, హక్కులను విస్మరిస్తే అది ప్రభుత్వ పతనానికి నాంది అవుతుందని హెచ్చరించారు. జీవో 49తో పాటు ఏజెన్సీ ప్రాంతాలకు సంబంధించిన చట్టాలు, జీవోలను అమలు చేయడంపై రాష్ట్ర ప్రభుత్వం, గిరిజన సంక్షేమ అధికారులు, తెలంగాణ గవర్నర్ వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే ప్రజాప్రతినిధులను గ్రామాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, నాగ, నరేష్, రమేష్, రవికుమార్, విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణికి 31 పిటిషన్లు

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 19 ప్రభాతవార్త:**




కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో బుధవారం మేయర్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 31 పిటిషన్లు స్వీకరించారు. ఆయా సమస్యలను పరిశీలించి తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను మేయర్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే. సుజాత, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ఆర్. విజయానంద్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ మహాధర్నా

**కొత్తగూడెం టౌన్, ఆగష్టు 19 ప్రభాతవార్త:**

పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో నిర్వహించనున్న మహాధర్నాకు రాష్ట్రవ్యాప్తంగా పెన్షనర్లు వేలాదిగా తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి. వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. కొత్తగూడెంలో నిర్వహించిన జిల్లా పెన్షనర్స్ గెట్ టుగెదర్ సదస్సులో ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయడంతో పాటు పెన్షనర్లకు పీఆర్సీ అమలు చేయాలని, రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డుల సమస్యలను పరిష్కరించి అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు పొందే అవకాశం కల్పించాలని కోరారు. పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు ఈజీఆర్ వెస్లీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. వెంకటేశ్వర్లు, రాష్ట్ర బాధ్యులు కేఎస్సీ చౌదరి, వై. వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎం. సుబ్బయ్యతో పాటు జిల్లా, మండలాల బాధ్యులు, రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు వారధి వర్క్‌బుక్ పంపిణీ

**పాల్వంచ, ఆగష్టు 19 ప్రభాతవార్త:**



ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి రాహుల్ ఐఏఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన వారధి కాంపిటేటివ్ కార్నర్ వర్క్‌బుక్‌ను కిన్నెరసాని గ్రామపంచాయతీ సర్పంచ్ వజ్జ రామకృష్ణ బుధవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాన్ని పెంపొందించడంతో పాటు పోటీ పరీక్షలకు అవసరమైన నైపుణ్యాలను మెరుగుపర్చేందుకు వారధి వర్క్‌బుక్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ, ఉపాధ్యాయుల సూచనలు పాటించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఎన్. చందు, వార్డు సభ్యుడు తాటి సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

**పాల్వంచ,ఆగష్టు 19,ప్రభాత వార్త :**

పాల్వంచ ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని హైస్కూల్ రోడ్డులో గల స్వాతి స్టూడియో వద్ద బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త డాగ్యురే చిత్రపటానికి సీనియర్ ఫోటోగ్రాఫర్లు రాము, సుభానీలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ తల్లి గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ వినియోగదారులకు నాణ్యమైన ఫోటో, వీడియో సేవలు అందించాలని సూచించారు. ఫోటోగ్రఫీ రంగంలో ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సూర్యం, సుధాకర్, భద్రం, శరత్, అప్పారావు, శేఖర్, రాజారావు, చందు, రఫీ, కార్తీక్, కుమార్ తదితరులతో పాటు పట్టణ, మండల ప్రాంతాలకు చెందిన ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.



## కాలం గడిచినా..గతాన్ని కళ్ల ముందు నిలిపే శక్తి ఫోటోగ్రఫీకే ఉంది

**ఘనంగా ఏనుకూరు మండలంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు.చెరగని జ్ఞాపకాలను పదిలం చేసేది ఫోటోగ్రఫీ..ఫోటోగ్రఫీ మండల అధ్యక్షుడు బీరెల్లి పరమేష్.**

*ఏన్కూరు,ఆగస్టు 19, ప్రభాత వార్త :*

కాలం గడిచిన గతాన్ని..కళ్ల ముందు నిలిపే శక్తి ఫోటోగ్రఫీకే ఉందని..ఫోటోగ్రఫీ మండల అధ్యక్షుడు బీరెల్లి పరమేష్ అన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన ఏనుకూరులో బీరెల్లి పరమేష్ ఆ ధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లు ఘనంగా వేడుకలు నిర్వహించారు.కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు..పండ్లు.. పంపిణీ చేశారు.ఈ



సందర్భంగా ఫోటోగ్రఫీ అధ్యక్షుడు బీరెల్లి పరమేష్ మాట్లాడుతూ..ఫోటోగ్రఫీ ప్రాధాన్యతను..స మాజంలో ఫోటోగ్రాఫర్ల పాత్రను ఆయన వివరించారు.ఫోటో అనేది కేవలం ఒక చిత్రం కాదని..జీవితంలోని మధుర మైన క్షణాలను..ముఖ్యమైన సంఘటనలను భవిష్యత్ తరాలకు చెరగని జ్ఞాపకాలుగా అందించే అమూల్యమైన సాధనమని ఆయన పేర్కొన్నారు. సాంకేతి క పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న కొద్దీ ఫోటోగ్రఫీ రంగంలోనూ అనేక మార్పులు వచ్చాయని..ప్రస్తుతం డిజిటల్ కెమెరాలు..మొబైల్ ఫోన్ల ద్వారా ఫోటోగ్రఫీ మరింత అందుబాటులోకి వచ్చిందని ఆయన తెలిపారు.అయినప్పటి కీ వృత్తిపరమైన ఫోటోగ్రాఫర్ల నైపుణ్యం. .సృజనాత్మకతకు ప్రత్యేక గు ర్తింపు ఉందన్నారు.వివాహాలు..శుభ కార్యాలు..సామాజిక కార్యక్రమాలు..ప్రకృతి దృశ్యాలు..చారిత్రక సంఘటన లు తదితర ఎన్నో సందర్భాలను ఫోటోగ్రాఫర్లు తమ కెమెరాల్లో బంధించి ప్రజలకు అందిస్తున్నారని ఆయన కొని యాడారు.ఒక మంచి ఫోటో వెయ్యి మాటలకు సమానమనే నానుడి ఫోటోగ్రఫీ గొప్పతనాన్ని తెలియజేస్తుందని ఆయన అన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా మండల ంలోని ఫోటోగ్రాఫర్లకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.ఫోటోగ్రఫీ రంగం మరింత అభివృద్ధి చెందాలని..ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న వారికి ప్రభుత్వం తగి న ప్రోత్సాహం అందించాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు కొవ్వూరి రామారావు,బాలా బత్తుల శివ కుమార్,భూక్యా జగన్, సైదా,బానోతు గోపికృష్ణ,సుధాకర్,సందీప్ కుమార్, సింగం నేటి నరేష్,రాజు, రవి,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదుతో ఊట్కూర్ లెనిన్ నగర్ లో లోవోల్టేజి సమస్య పరిష్కారం

**ట్రాన్స్ కో అధికారులు, సిబ్బందికి గ్రామస్తుల కృతజ్ఞతలు**

*కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ఊట్కూరు గ్రామం లోనిలెనిన్ నగర్ లో నెలకొన్న విద్యుత్ లో వోల్టేజి సమస్యను బుధవారం ట్రాన్స్ కో అధికారులు, సిబ్బంది పరిష్కరించారు.కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారంఎంపీడీవో ధరావత్ సోంలాల్, తాసిల్దార్ కె.వి శ్రీనివాసరావు, ఎంపీ ఓ వి వి ఎస్ శాస్త్రి అధ్యక్ష తన నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో లెనిన్ నగర్ లో లోవోల్టేజి సమస్యను పరిష్కరించాలని ఆ కాలనీకి చెందిన షేక్ సలీం లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.దీంతో ఎంపీడీవోఆదేశాల మేరకు కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీని వాసులు, ఊట్కూరు సబ్ స్టేషన్ కి చెందిన లైన్ ఇన్స్పెక్టర్ సుధా శ్రీనివాస్, లైన్మెన్ ముడిక శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్ బి.నాగేశ్వరరావు,జూనియర్ లైన్మెన్ నాగరాజు సిబ్బంది స్పందించి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్ లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించారు.దీంతో ఆ కాలనీవాసులు, విద్యుత్ వినియోగ దారులు మండల అధికారులకు, ముఖ్యంగా ట్రాన్స్ కో అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.లో వో ల్టేజ్ సమస్య తొలిగిపో వటంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.సమస్యను ప్రజావాణిలో విన్నవించి పరిష్కరింపజేసినందుకు గ్రామ



## కళాకారుడికి కలం చేయూత..

**ప్రజా గాయకుడు నాగేంద్రకు అండగా నిలిచిన విలేఖరి బోడ అశోక్ ఫోటోగ్రాఫిక్ పరికరాల వితరణ..**

*కారేపల్లి: ఆగస్టు 19 ప్రభాతవార్త*

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజా గాయకుడు నాగేంద్రబాబుకు ఓ పత్రిక విలేఖరి బోడ అశోక్ నాయక్ అండగా నిలిచి ఫోటోగ్రఫీ పరికరాలను వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా కారేపల్లి ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు నాగేంద్రబాబును అభినందించి ఘనంగా సన్మానించారు.సీనియర్ జర్నలిస్టులు వార్త వెంకటేశ్వర్లు,సాక్షి పాలిక శ్రీనివాస్ చేతుల మీదుగా నాగేంద్రబాబుకు పరికరాలను అందజేసి శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ



ఒక దృశ్యాన్ని బంధించడంతో పాటు కాలాన్ని, చరిత్రను, మన జ్ఞాపకాలను భద్రపరిచే శక్తివంతమైన కళ అని అన్నారు.ఒక్క చిత్రం ఎన్నో మాటలు చెప్పగలదని, సమాజంలో చోటుచేసుకునే అనేక కీలక ఘటనలకు ఫోటో శాశ్వత సాక్ష్యంగా నిలుస్తుందని అన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని గాయకుడు నాగేంద్ర తన పాటల రచన, సంగీత సాధనకు వినియోగించుకునేందుకు అవసరమైన లైటింగ్ స్టాండ్,మోత్ సంబంధిత పరికరాలను కారేపల్లి దిశ విలేకరి బోడ అశోక్ నాయక్ అందజేయడం అభినందనీయం అని అన్నారు.కళాకారుడి ప్రతిభకు ప్రోత్సాహం లభిస్తే..సమాజం అందించే సహకారం అనేది అతని కళా ప్రయాణానికి గొప్ప బలమవుతుందనే సందేశాన్ని ఇవ్వడం జరిగింది అని అన్నారు.ఫోటోగ్రఫీ,జర్నలిజం, సంగీతం,సాహిత్య రంగాల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధానికి ఈ వేడుక ప్రతీకగా నిలిచింది.ఈ కార్యక్రమంలో మనం విలేకరి గుగులోత్ శివ,విజన్ ఆంధ్ర విలేకరి జంగా నరేష్,నవభూమి విలేకరి కేతిమళ్ల సురేష్, పొలిటికల్ ఎనలిస్ట్ మల్లేష్ యాదవ్,ఇరానీ కేఫ్ నిర్వాహకులు నరేష్,పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు

*వైరా రూరల్ ఆగస్టు 19 (ప్రభాతవార్త)*

మంగళవారం రాత్రి సోమవారం గ్రామంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని మృతి చెందిన సంఘటనలో కోస్టాల గ్రామానికి చెందిన వేముల భాస్కర్ తన నేత్రాలను కుటుంబ సభ్యుల అంగీకారంతో నేత్రదానం చేశారు. ఈ నేత్రాలను ఖమ్మం నేత్ర నిధి సభ్యులు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఖమ్మం నేతనిధి సభ్యులు మాట్లాడుతూ మరణాంతరం ప్రతి ఒక్కరు నేత్రదానం చేయడం వల్ల మరొకరికి చూపును అందించిన వారు అవుతారని అన్నారు. అందుకు గాను ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయాలని అన్నారు.

## మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి..

**టీడీపీ మండల అధ్యక్షుడు తాతా సుధాకర్ డిమాండ్**

*కొణిజర్ల ఆగస్టు19ప్రభాత వార్త:*

పంచాయతీ కార్మికులతో వెట్టి చాకిరి చేయించే మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు తాతా సుధాకర్



ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధన కోసం పంచాయతీ మల్టీపర్పస్ కార్మికులు చేస్తున్న సమ్మెను బుధవారం సందర్శించి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మేరకు పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలన్నారు. కార్మికులను అక్రమంగా తొలగిస్తున్న సర్పంచ్ల పై ప్రభుత్వ ఉత్తర్వులకు అనుగుణంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆన్లైన్లో నమోదు గాని కార్మికుల పేర్లను వెంటనే నమో చేయాలని చనిపోయిన కార్మికులకు దహన సంస్కారాల కింద రూ30 వేలు రూపాయలు ఇవ్వాలన్నారు. న్యాయమైన పంచాయితీ కార్మికుల డిమాండ్లను మానవతా దృక్పథంతో ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు.

## మిరప సాగుపై రైతులు పునరాలోచించుకోవాలి...

**నాణ్యమైన నారుతోనే రైతులకు మేలు..**

**జిల్లా ఉద్యాన అధికారి**

*కొణిజర్ల ఆగస్టు 19 ప్రభాత వార్త:*

తెలంగాణ ప్రభుత్వం కల్తీ నారును అరికట్టి, రైతులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన నారును అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ఉద్యానశాఖ ద్వారా నర్సరీల తనిఖీలను చేపడుతోందని జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి ఎం.వి. మధుసూదన్ తెలిపారు.
బుధవారం కొణిజర్ల మండలంలో పలు నర్సరీలను తనిఖీ చేసారు.ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు మిరప సాగుపై పునరాలోచన చేసి, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని మాత్రమే సాగు చేపట్టాలని సూచించారు. మిరప సుమారు ఏడు నెలల కాలపరిమితి గల అధిక పెట్టుబడి పంట అని, నాట్లు వేసిన దశ నుంచి కోత పూర్తయ్యే వరకు నిరంతర నీటి అవసరం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం వర్షపాతం అనిశ్చితంగా ఉండటం, భూగర్భ జలాల లభ్యత తగ్గుతున్న నేపథ్యంలో రైతులు విచక్షణతో పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి అవసరం ఉండే ఉద్యాన పంటలను సాగు చేయాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.దీనితో పాటు ఆయిలపామ్ తోటలను సందర్శించి వాటి యాజమాన్యం గురుంచి తెలియజేసారు. కార్యక్రమంలో వైరా డివిజన్ ఉద్యాన అధికారి ఆకుల వేణు, ఆయిలపామ్ విస్తరణ అధికారి విశ్వ , పాల్గొన్నారు.



## మూడు రోజుల మృత్యుపోరాటం తర్వాత మహిళ మృతి

**పెట్రోల్ పోసి నిప్పంటించాడా...?**

**నిందితుడి ఇంటి ముందు మృతదేహంతో బంధువుల ఆందోళ**

*వైరా రూరల్ ఆగస్టు 19 (ప్రభాతవార్త)*

వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో మహిళ సజీవ దహనం ఘటన తీవ్ర కలకలం రేపింది. గ్రామంలో వినిపిస్తున్న ఆరోపణల ప్రకారం. గొల్లెనపాడులో నివాసం ఉంటున్న మామిడాల నాగమ్మపై అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కంకణాల సురేష్ సోమవారం సాయంత్రం పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు సమాచారం. తీవ్రంగా కాలిన నాగమ్మ మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి బుధవారం తుదిశ్వాస విడిచింది. ఖమ్మం సమీపంలోని అల్లిపురం గ్రామానికి చెందిన నాగమ్మ కొంతకాలంగా భర్తకు దూరంగా ఉంటూ గత నాలుగేళ్లుగా గొల్లెనపాడు గ్రామంలో నివాసం ఉంటున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఆటో నడుపుతూ జీవనం సాగించే కంకణాల సురేష్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది, ఇద్దరి మధ్య వివాదానికి దారితీసే సంబంధాలు ఉన్నట్లు గ్రామంలో ప్రచారం జరుగుతోంది. అయితే ఈ విషయాలపై అధికారిక నిర్ధారణ కావాల్సి ఉంది.సోమవారం సాయంత్రం ఇద్దరి మధ్య గొడవ జరిగిన సమయంలో సురేష్ నాగమ్మపై పెట్రోల్ పోసి నిప్పంటించినట్లు స్థానికులు చెబుతున్నారు. మంటల్లో చిక్కుకున్న నాగమ్మ ప్రాణభయంతో పరుగులు తీసినట్లు సమాచారం. ఈ ఘటనలో సురేష్‌కు కూడా రెండు చేతులకు కాలిన గాయాలైనట్లు గ్రామస్తులు చెబుతున్నారు. సంఘటన స్థలంలో సురేష్‌కు చెందిన సెల్‌ఫోన్ పడిపోయిందని, దానిని స్థానికులు గుర్తించినట్లు కూడా సమాచారం.తీవ్రంగా కాలిన నాగమ్మను కుటుంబ సభ్యులు, స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. మూడు రోజుల పాటు చికిత్స పొందిన ఆమె పరిస్థితి విషమించడంతో బుధవారం మృతి చెందింది. నాగమ్మ మృతి విషయం తెలుసుకున్న ఆమె భర్త, బంధువులు మృతదేహాన్ని తీసుకుని కంకణాల సురేష్ ఇంటి ముందు ఉంచి ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నిరాహార దీక్ష చేశారు. దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.సమాచారం అందుకున్న వైరా ఎస్సై పుష్పాల రామారావు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలిస్తున్నారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు అసలు కారణాలు, బాధ్యులెవరన్నది పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.



## సాతానిగూడెం డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పారిశుద్ధ్య పనులు

*కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం సాతానిగూడెం డబుల్ బెడ్ రూమ్ ల కాలనీలో



బుధవారం పారిశుధ్య పను లను నిర్వహించారు.సర్పంచ్ రెడ్యా, పంచాయతీ కార్యదర్శి సిహెచ్ లావణ్య ల ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులను నిర్వహిం చారు.సైడ్ డ్రైనేజీ లో ఉన్న నీటిని, చెత్తా,చెదారాన్ని తొలగించారు.పరిసరాలను పరిశుభ్రపరి చారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల ని,నీరు నిల్వ ఉండకుండా తగిన జాగ్రత్తలు తీ సుకోవాలని కాలనీవాసులను ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమం లో అంబేద్కర్ యువసేన జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి సతీష్,మల్టీపర్పస్ వర్కర్లు, స్థానికులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## మృతి చెందిన షేక్ లాల్ బాబు కుటుంబానికి ఆర్థిక సాయం

**అందజేసిన మద్దులపల్లి సర్పంచ్ పడిగ నాగమణి**

*కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో ఇటీవల కరెంట్ షాక్ కు గురై చికిత్స పొందుతూమంగళవారం మృతి చెందిన షేక్ లాల్ బాబు (40) కుటుంబానికి సర్పంచ్ పడిగ నాగమణి, ఉపసర్పంచి గడ్డం వెంకటేశ్వర్లు



బుధవారం రూ.5వేలు ఆర్థిక సాయంగా అందజేశారు.లాల్ బాబు మృతదేహంపై పూలమాలవేసి నివాళు లర్పించారు.లాల్ బాబు మృతి తీరని లోటు అ ని,వారి సేవలు మరువలేనివని పేర్కొన్నారు.కుటుంబ సభ్యులను పరామర్శించి మనో ధైర్యం కల్పించారు.అధైర్య పడవద్దు అని అండగా ఉం టామని అన్నారు.లాల్ బాబు అంత్యక్రియల ని మిత్తం ఆర్థిక సాయం అందజేసిన ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు సామా మోహనరెడ్డి,కత్రాల రాంబాబు,నల్లమోతు వెం కన్న, బిఆర్ఎస్ శ్రేణులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి మండల సభ.

**మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలి..**

**సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు,అధికారులకు సూచన.**

**మండల స్పెషల్ ఆఫీసర్ ఎండి ముజాహిద్దీన్.**

*ఏన్కూరు,ఆగస్టు 19, ప్రభాతవార్త:*
ప్రజా సమస్యల పరిష్కారానికి..గ్రామాల సర్వతో ముఖాభివృద్ధికి దిక్సూచిలా..నిజమైన ప్రజావేదిక గా మండల స భ మారాలని మండల స్పెషల్ ఆఫీసర్ ఎండి ముజాహిద్దీన్ పిలుపునిచ్చారు.మండల కేంద్రమైన ఏన్కూరు లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ ఆధ్వ ర్యంలో నిర్వహిం



చారు.ప్రజా ప్రతినిధులు..వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మండలంలో చే ప ట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై..గ్రామాలలో నెలకొన్న సమస్యలపై చర్చించారు.ఈ సందర్భంగా మండల స్పె షల్ ఆఫీసర్ ఎండి ముజాహిద్దీన్ మాట్లాడుతూ..గ్రామపంచాయతీలు సమగ్రాభివృద్ధి సాధించడమే లక్ష ్యంగా ప్రణా ళిక తయారు చేయాలని ఆయన అన్నారు.ప్రతి 45 రోజులకు ఒకసారి తప్పనిసరిగా..మండల సభ నిర్వహించాల ని ఆయన ఆదేశించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు..ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారాని కి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు.మండలంలోని అభివృద్ధి పనులు..ప్రజా సమస్యలపై చర్చించి సంబం ధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మ న్ గు గ్గులోతు లచ్చిరాం నాయక్,వివిధ శాఖలకు సంబంధించిన అధికా రులు,సర్పంచులు, గ్రామ పంచాయతీ కా ర్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మద్దులపల్లి లో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు**

*కామేపల్లి, ఆగస్టు 19 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను గురువారం ఉదయం 9:30 గంటలకు రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్



అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు బుధవారం తెలిపారు.ఈ వేడుకలలో జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు,అనుబంధ సంఘాల అధ్య క్షులు,కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## కెమెరా కంటితో చరిత్రను భద్రపరిచే ఫోటోగ్రాఫర్లు:

**ఎంపీడీవో బి.పద్మ కారేపల్లిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం,**

*కారేపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త*
ఛాయాచిత్రం కేవలం ఓ క్షణాన్ని మాత్రమే కాదు.ఓ కాలాన్ని కళ్లముందు నిలుపుతుందనిఎంపీడీవో బి.పద్మ అన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని సింగరేణి మండల ఫోటో, వీడియోగ్రాఫర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కారేపల్లిలో వేడుకలు ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం గంగమ్మతల్లి ఆలయ సమీపంలోని సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో బి.పద్మ ముఖ్యఅతిథిగా పాల్గొని సంఘం జెండాను ఆవిష్కరించారు.ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యుర్ చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో పద్మ మాట్లాడుతూ కుటుంబ వేడుకల నుంచి చారిత్రక ఘట్టాల వరకు ప్రతి సందర్భానికి ఫోటోగ్రాఫర్ సాక్షి గా నిలుస్తారని పేర్కొన్నారు.కాలం మారినా ఛాయాచిత్రం ఆనాటి జ్ఞాపకాలను సజీవంగా ఉంచుతుందన్నారు. ఫోటోగ్రఫీ వృత్తి మాత్రమే కాదని.జ్ఞాపకాలను చరిత్రగా మలిచే కళ అని తెలిపారు.మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఆధునిక పరికరాలు, కొత్త విధానాలపై ఫోటోగ్రాఫర్లు అవగాహన పెంచుకోవాలని సూచించారు.కారేపల్లి సర్పంచ్ మేదరి టోనీ ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగంలో సేవలందిస్తున్న పలువురిని సన్మానించారు. సంఘం అధ్యక్షుడు పిచ్చయ్య, కార్యదర్శి ప్రసాద్, కోశాధికారి రెడ్డితో పాటు ఆదినారాయణ, ప్రేమ్‌కుమార్, అనిల్, భావసింగ్, పాపారావు, భగవాన్, అన్వర్, చంటి, వినోద్, వెంకటేశ్వర్లు, జ్యోతిబసు, కన్ని, వరప్రసాద్, రియాజ్ పాల్గొన్నారు.

## బాధితులకు భరోసా కల్పిస్తూ రాములన్న పర్యటన

**ఫారెస్ట్ అధికారి నవీన్ దశదిన కర్మకు హాజరు**

**జమ్ము పార్థివదేహానికి నివాళులు..**

**మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్**

*కారేపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త*
మండలంలో వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పలు కుటుంబాలను బుధవారం పరామర్శించారు. వెంకటీయా తండా గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ జడ్పీటీసీ బానోత్ దేవుల నాయక్ కుమారుడు ఫారెస్ట్ అధికారి బానోత్ నవీన్ దశదిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూలతో నివాళులర్పించారు. అంతకు ముందు అనంతరం తండా గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ పెద్దమ్మ వాంకు డోత్ జమ్మూ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులార్పించారు. ఈకార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ రైతుబంధు కన్వీనర్ హన్మకొండ రమేష్, మాజీ సంత చైర్మన్ అడ్డగోడా ఐలయ్య, సర్పంచ్లు అంగోత్ మత్రు, బానోత్ కుమార్ ప్రియాంక, మాజీ సర్పంచ్ లు భూక్య రంగారావు, బానోత్ రాందాస్, కుర్సం సత్యనారాయణ, బానోత్ రాందాస్ సంధ్య, వాంకుడోత్ కృష్ణ, మాజీ ఎంపీటీసీ మూడ్ మోహన్ జ్యోతి, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, నాయకులు బత్తుల శ్రీనివాస్, అడపా పుల్లారావు, కోటప్పారావు, బబ్బుల ఉపేందర్, భూక్య రాంకిషోర్, బానోత్ రాజేష్, బానోత్ కోటి,



## మండలంలో శాంతియుతంగా జరిగిన ఏజెన్సీ బంద్...

*కారేపల్లి ఆగస్టు 19 ప్రభాతవార్త*
ఆదివాసి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఏజెన్సీ బంద్ లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో జరిగే ఏజెన్సీ బందును విజయవంతం అయిందని తుడుం దెబ్బ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలలో జరిగిన అన్యాయం గురించి ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దారుణం అని అన్నారు.29 శాఖలలో జీవో 3 తో సహా షెడ్యూల్ ప్రాంత ఉద్యోగాలన్నీ కలిపి ప్రత్యేక చట్టం చేయాలి .కానిస్టేబుల్ ఉద్యోగాలలో 109 జీవో ప్రకారం 75 !! వాట మాది మాకు ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలనిఐటీడీఏ ల ద్వార ఏజెన్సీ ఉద్యోగాల భర్తీ చేయడంతో పాటు1/70 మరింత పకడ్ బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి కల్తి రాంప్రసాద్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు బచ్చల వెంకటేశ్వర్లు, వట్టం నాగేశ్వరావు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఖమ్మం జిల్లా , కార్యదర్శి ఎదలపల్లి శ్రీనివాస్ తిళీగీ కార్యదర్శి, పునేం శివరాం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,కార్యదర్శి ఈసాల రాంబాబు , ఈసం భాస్కర్ , జబ్బ శివరాం , ఆదివాసి యువత తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఆర్ఎస్పి కాలువల నుంచి సాగునీరు అందించాలి

### సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్

**కూసుమంచి, ఆగస్టు 19 (ప్రభాతవార్త ) :**




ప్రస్తుతం వాతావరణ మార్పులు వల్ల వర్షాలు సమృద్ధిగా లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే ఎస్. ఆర్ .ఎస్ .పి. కాలువల ద్వారా మండలంలోని పాలేరు జలాశయానికి నీటిని తరలించి సాగర్ ఆయకట్టు పంటలను, మండలానికి నీటిని అందించి మండల వ్యాప్తంగా రైతుల పంటలను కాపాడాలని, పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవ చూపాలని సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని పద్మా రెడ్డి భవనంలో యడవల్లి రమణారెడ్డి అధ్యక్షతన జరిగిన సిపిఎం జరిగిన జనరల్ బాడీ సమావేశంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ..ప్రస్తుత పరిస్థితులలో రైతులు ఇప్పటికే వరి, పత్తి, తదితర పంటలు సాగు చేశారని, ఈ పంటలను కాపాడుకోవడానికి నాగార్జున సాగర్ లో నీటి లభ్యత లేనందున, ప్రత్యామ్నాయంగా ఎస్సారెస్పీ కాలువల ద్వారా మండలానికి నీటిని తరలించి, పాలేరు జలాశయాన్ని, మండలంలోని చెరువులు, కుంటలను నింపి, పంటలను కాపాడాలి, భూగర్భ జలాలను పెంచాలని, పంటలను కాపాడవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. గత సంవత్సరం వరి 24,569 ఎకరాలు సాగు చేయగా.. ప్రస్తుతం 17,561 ఎకరాలు మాత్రమే సాగు చేశారని, గత సంవత్సరం పత్తి 13,000 సాగు చేయగా.. ప్రస్తుతం 11020 ఎకరాలుగా సాగు చేశారని, వీటితోపాటు మండల వ్యాప్తంగా మిర్చితోపాటు, కొంత వాణిజ్య పంటలు వేశారని ఈ పంటలను కాపాడుకోవడానికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఎస్సారెస్పీలో నీటి లభ్యత ఉన్నందున తక్షణమే ఎస్ఆర్ఎస్పీ కాలువల ద్వారా నీటిని మండలానికి అందించి రైతుల పంటను కాపాడాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, కర్ణబాబు,గన్య నాయక్, మండల కమిటీ సభ్యులు, గ్రామశాఖ కార్యదర్శులు, పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ సభ్యులు పాల్గొన్నారు.

## జీవో నెంబర్ 33 తక్షణమే రద్దు చేయాలి

### టీ డబ్ల్యు యం ఎఫ్ జిల్లా బాధ్యులు గుండా ఉపేందర్ రెడ్డి

**కూసుమంచి, ఆగస్టు 19 (ప్రభాతవార్త ) :**

ఇందిరమ్మ ఇళ్ల కమిటీలకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 33 ను తక్షణమే రద్దు చేయాలని టీ డబ్ల్యూ ఎం ఎఫ్ జిల్లా బాధ్యులు గుండ ఉపేందర్ రెడ్డి కోరారు. బుధవారం కూసుమంచి మండలం క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం టీ డబ్ల్యు యం ఎఫ్ ఇంచార్జీ కర్ల రామారావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. జి ఓ నంబర్ 33 వలన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించిన గ్రామ పంచాయతీ వార్డు సభ్యులకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ లో ఎటువంటి భాగస్వామ్యం లేదని , తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆ జీవో 33 రద్దు చేసి వార్డు సభ్యులకు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ లో ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని కోరినట్లు వివరించారు. వినతి పత్రం అందించిన వారిలో కట్ట అప్పారావు, చెరుకుపల్లి వీరయ్య, మంద నవ్య చంద్రశేఖర్ గౌడ్, ఐతగాని నవీన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 24 నుంచి ఆటో, క్యాబ్ డ్రైవర్ల బంద్ గోడ పోస్టర్, ఆటో స్టిక్కర్ ఆవిష్కరణ

### ఖమ్మం జిల్లా జేపీసీ బందు పిలుపు

### ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయలు ఇవ్వాలి.

**ఖమ్మం టౌన్, ఆగస్టు 19,ప్రభాత వార్త,**



ఈరోజు బీఆర్టీయూ ఖమ్మం జిల్లా కార్యాలయంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు షేక్ సత్తార్మియా అధ్యక్షతన జరిగిన జేపీసీ సమావేశం. ఈ సమావేశంలో తీళిగిగీ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు పగడాల నాగరాజు, తి౹ళిగిజూనీది౹గిగీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 2019 రవాణా చట్టం రద్దు చేయాలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని జీవనభృతి 12000 చెల్లించాలని , సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని , రవాణా రంగంలో ఆటో కార్మికులు ఎంతో కీలకపాత్ర వహిస్తున్నారని తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత బస్సు వల్ల ఆటో



కార్మికులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని అన్నారు . ఆటో ఈఎంఐ కిస్తీలు ( ఫైనాన్స్ ) కట్టలేక ఆటోలను అమ్ముకొని రోడ్డున పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం దుర్మార్గమని అన్నారు . ముఖ్యంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్నికలలో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ప్రతి ఆటో కార్మికునికి సంవత్సరానికి 12,000 జీవన భృతి వెంటనే చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఆటో కార్మికులు కిరాయిలు లేక అడ్డా ల మీద కూర్చుని ఏ కిరాయి దొరుకుతుందా ఎవరు వస్తారు అని ఎదురుచూస్తున్నారు .అందులో భాగంగా ఖమ్మం జిల్లాలో కూడా రాపిడో లాంటి ప్రైవేట్ సంస్థలు వస్తున్న పరిస్థితి కనిపిస్తుంది . ఇప్పటికే కిరాయిలు లేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు రాపిడో లాంటి సంస్థలు గుది బండగ మారాయి . రవాణా కార్మికులకు ఓలా ఉబర్ లాంటి ప్రైవేట్ యాప్ రద్దుచేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం టి యు యాప్ ప్రవేశపెడతానని కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పిస్తానని హామీ ఇచ్చినటువంటి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు . రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు రవాణా రంగ కార్మికుల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రిగాని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కానీ స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వల్ల ఆటో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు . పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆటో కార్మికులకు జీవన భృతి చెల్లించినప్పుడు మరి తెలంగాణ రాష్ట్రంలో జీవన భృతి ఎందుకు చెల్లించరని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు . ఆటో కార్మికుల ప్రయాణం మొత్తం రోడ్డుమీదనే ఉండటంవల్ల వారి యొక్క జీవనం ప్రశ్నార్థకంగా మారిందని వారి సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఒక సమగ్ర చట్టం చేయాలన్నారు . రవాణా రంగ కార్మికులకు గుది బండగ మారిన 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని అన్నారు . ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ జీవన భృతి 12000 వెంటనే చెల్లించాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కార్మికులకు అనువైన చోట అడ్డా లు ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి మోటార్ రంగం అధ్యక్షులు పాల్వంచ కృష్ణ , తి౹ళిగిజూనీది౹గిగీ జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్ , తి౹గిగీది ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు పేరబోయిన మోహన్రావు ,గివిగిగీది రవీందర్, గిగీది౹ శ్రీనివాస్,బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఎండి వై పాషా, ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి జిల్లా శ్రీనివాస్, జిల్లా శ్రీనివాస్ ,టియుసిఐ శ్రీను,తి౹ళిగిజూనీ జిల్లా కోశాధికారి ధరావత్ రాందాస్, తి౹గిగీది జిల్లా కార్యదర్శి రావుల శ్రీనివాస్ మరియు మోరీమేకల అమరయ్య, ౹విగిగీది అధ్యక్షులు రవీందర్ రెడ్డి నాయకులు తోట నాగరాజు , ముల్లార్ మరియు నాయకులు పాల్గొన్నారు పాల్గొన్నారు .

## ఫోటోగ్రాఫర్స్ కు సన్మానం

**కేసముద్రం, ఆగస్టు 19, ప్రభాతవార్త**

ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ సందర్భంగా బుధవారం కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు యర్నం శ్రీరాములు ఆధ్వర్యంలో మండలంలోని ఫోటో గ్రాఫర్స్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్ర మాలను అందంగా చిత్రీకరిస్తూ, ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేస్తున్న మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు డోలి రాజేష్, అసోసియేషన్ ట్రెజరర్ పింగిలి నాగరాజు, బ్రహ్మం, జేరిపోతుల మధు ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానించి శుభాకా ంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ట్రెజరర్ మడిపెద్ది వెంకటేష్ పాల్గొన్నారు.




## పిఆర్సిని వెంటనే ప్రకటించాలి

**కొత్తగూడ, ఆగస్టు19, ప్రభాత వార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలని, పెండింగ్లో ఉన్న 6 డి ఏ లను విడుదల చేయాలని, కాంగ్రెస్ హామీ ఇచ్చిన విధంగా సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రకటించాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేసే పండిత టీచర్లను అప్గ్రేడ్ చేయాలని, కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని మినిమం టైం స్కేల్, ఆరోగ్య కార్డులను వెంటనే విడుదల చేసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో వైద్యం చేయించాలని, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు నెల్లుట్ల భాస్కర్ డిమాండ్ చేశారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సమావేశాలలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు లక్కాకుల రమేష్ ,జిల్లా కౌన్సిలర్ వాసం ప్రభాకర్, మండల అధ్యక్ష, కార్యదర్శులు చాట్ల పొట్టయ్య, జాటోత్ జిమ్మీ లాల్ ,మండల ఉపాధ్యక్షులు దుప్పటి సుధాకర్, కార్యదర్శి భానోత్ వెంకన్న పాల్గొన్నారు.